VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 232, పేజీలు - 08
శుక్రవారం, ఫిబ్రవరి 6, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్
ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక
HYDERABAD

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social Links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## కాంగ్రెస్‌కు రెబల్ సెగ

### - మున్సిపల్ పోరులో అధికార పార్టీకి అంతర్గత పోరు ముప్పు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీలో అలజడికి కారణం అవుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గెలుపు గుర్రాలుగా భావించి ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున నాయకులను చేర్చుకోవడం, పాత క్యాడర్, కొత్తగా వచ్చిన వారి మధ్య సమన్వయం లోపించడం ఇప్పుడు పార్టీకి శాపంగా మారింది. టికెట్ ఆశించి భంగపడ్డ ఆశావాహులు పెద్ద సంఖ్యలో స్వతంత్రులుగా బరిలో నిలవడం, కొన్ని చోట్ల బీ-ఫామ్ దక్కని వారు తిరుగుబాటు అభ్యర్థులుగా ప్రచారం ప్రారంభించడం పార్టీ హైకమాండ్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

**పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే సమస్య**

ఇటీవలే ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో రెబల్ అభ్యర్థుల వల్ల పార్టీకి జరిగిన నష్టంపై హైకమాండ్‌కు స్పష్టమైన నివేదిక అందింది. చాలా చోట్ల కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థుల కంటే, టికెట్ దక్కక రెబల్‌గా పోటీ చేసిన వారే విజయం సాధించారు. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని ఈసారి అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని అధిష్ఠానం సూచించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒకే వార్డులో ఇద్దరు ముగ్గురు కీలక నేతలు పోటీ పడటం, వారికి స్థానిక ఎమ్మెల్యేలు , మంత్రుల మద్దతు ఉండటం వల్ల సమస్య మరింత జటిలమైంది.

**తమ వర్గం వారికే చాన్సిచ్చిన జిల్లా స్థాయి నేతలు**

పార్టీలోని వర్గ రాజకీయాలు కూడా రెబల్స్ పెరగడానికి ప్రధాన కారణం. జిల్లా స్థాయి నేతలు తమ వర్గానికి చెందిన వారికే టికెట్లు ఇప్పించుకోవాలనే పట్టుదలతో ఉండటం వల్ల, సమర్థులైన ద్వితీయ శ్రేణి నాయకత్వానికి అవకాశాలు రాలేదు. జగిత్యాల వంటి ప్రాంతాల్లో సీనియర్ నేత జీవన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గాల మధ్య టికెట్ల పంపిణీలో జరిగిన రగడ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇటువంటి విభేదాలు ఓట్ల చీలికకు దారితీసి, ప్రత్యర్థి పార్టీలైన బీజేపీ , బీఆర్ఎస్‌లకు అనూహ్యంగా లాభం చేకూర్చే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు ఆందోళన చెందుతున్నారు.

**చివరి క్షణంలో తేలిన అభ్యర్థులు**

స్క్రీనింగ్ కమిటీల జాప్యం వల్ల ఆఖరి నిమిషం వరకు అభ్యర్థులపై స్పష్టత లేకపోవడంతో, నిరాశ చెందిన నేతలు ప్రత్యామ్నాయ దారులు వెతుక్కున్నారు. అధికారంలో ఉన్నాం కాబట్టి గెలుపు సులభం అనే ధీమాతో కొందరు నేతలు రెబల్స్‌ను బుజ్జగించడంలో నిర్లక్ష్యం వహించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 3వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసినప్పటికీ, ఇంకా అనేక వార్డుల్లో రెబల్స్ బరిలో ఉన్నారు. మరి ఈ 'రెబల్' సమస్యను అధిగమించి కాంగ్రెస్ ఆశించిన స్థాయిలో మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందో చూడాల్సి ఉంది. హోరాహోరీగా సాగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఇతర పార్టీలతో పాటు రెబల్స్ కూడా పెద్ద సమస్యగా మారారు.

## విపక్షాలపై నిప్పులు చెరిగిన మోడీ

### - విదేశీ డీల్స్ పై వివరణ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** విపక్షాలతో పాటు గతంలో ప్రధానులుగా పనిచేసిన వాళ్ల తప్పిదాల్ని సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ రాజ్యసభలో వెల్లడించారు. బుధవారం లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నందుకు నిరసనగా గురువారం ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విపక్షాలు ప్రయత్నించాయి. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముగింపు పలుకుతూ ప్రధాని కీలక ప్రసంగం చేశారు.ఓవైపు తాను ప్రసంగం చేస్తున్నా నిలబడి నినాదాలు చేస్తున్న విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేను ఉద్దేశించి "మీ వయస్సు ప్రకారం మీరు కూర్చుని నినాదాలు చేయవచ్చని

2లో..

## కల్తీ నెయ్యిపై ఏకసభ్య కమిటీ

- తిరుమల నెయ్యి కల్తీపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజం
- గత వైసీపీ ప్రభుత్వం 2022 నివేదికను ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టిందని ఆరోపణ
- సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రక్షాళన మొదలుపెట్టానని వెల్లడి
- పామాయిల్, కెమికల్స్, జంతువుల కొవ్వుతో నెయ్యి తయారు చేశారని ఆగ్రహం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టి, భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని, ఇది క్షమించరాని మహా పాపం అని ఆయన అభివర్ణించారు. దేవుడితో చెలగాటమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అపవిత్ర ఘటనలను గుర్తుచేస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల కీలక సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

**భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు**

కరడుగట్టిన నేరస్థులు అసత్యాన్ని ఎలా నమ్మిస్తారో, అలాగే గత పాలకులు ఇప్పుడు మాట్లాడుతున్నారని చంద్రబాబు అన్నారు. "సీబీఐ

2లో..



## బీజేపీని గెలిపిస్తే రూ.500 కోట్లు తీసుకొస్తాం

### - హుజూరాబాద్‌లో బండి సంజయ్ ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. హుజూరాబాద్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం రూ.259 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్నేళ్లుగా హుజూరాబాద్

3లో..

## బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధం

### - సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పరోక్షంగా ఒక్కటయ్యాయని, ఆ రెండు పార్టీల మధ్య అపవిత్ర కలయిక ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతి అక్రమాల నుంచి వారిని కాపాడేందుకు బీజేపీ నేతలు భారీగా లంచాలు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా చొప్పదండిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో రేవంత్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రయోజనాలను

2లో..

### తిరుమల వెంకటేశ్వర స్వామిపై

## వైసీపీకి పగ

### - ధర్మంపై గౌరవం లేదన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడలేదని కల్తీ పామాయిల్ మాత్రమే వాడారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఇది ఈ ఒక్కరోజు ఆలోచన కాదని చాలా కాలం క్రితమే పుట్టిందని అనుమానం వ్యక్తం చేశారు. వీళ్లంతా ఏడు కొండలవాడిపై పగ బట్టారని ఆరోపించారు. తిరుమలేశుడికి ఏడు కొండలు ఎందుకు రెండు కొండలు చాలనే వాదన నుంచి వచ్చిన వాళ్లకు మన ధర్మంపై ఎలాంటి గౌరవం ఉంటుందని ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు దేవాలయాలపై దాడులు జరిగాయన్నారు పవన్. విగ్రహాల తలలు తీసేశారని, వస్తువులు దొంగిలించారని అన్నారు. వాటి గురించి ప్రశ్నిస్తే పిచ్చోళ్లు, ఆకతాయిలు చేశారంటూ బుకాయించారని తెలిపారు. వస్తువుల గురించి ప్రశ్నిస్తే పోతే ఏమైపోతుందని తిరిగి నిలదీశారని గుర్తు చేశారు. ఇలా ప్రతి సందర్భంలో వారిని వారు సమర్థించుకున్నారే తప్ప చర్యలు తీసుకోవాలనే ఆలోచన వారికి రాలేదని చెప్పారు. అలాంటిదే కల్తీ నెయ్యి విషయంలో జరిగిందని వివరించారు.

2లో..

## వచ్చేది బీఆర్ఎస్ సర్కారే, సీఎం అయ్యేది కేసీఆరే!

### - మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని హీటెక్కిస్తున్న గులాబీ నేతలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం పీక్స్‌కు చేరుకుంటోంది. ప్రచారానికి ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండటంతో పార్టీలన్నీ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ నేతలు ప్రచారం హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతూ రేవంత్ పని అయిపోయిందని బీఆర్ఎస్ నేతలు ప్రజలకు నూరిపోస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే గులాబీ జెండాయే ఎగురుతుందని, కేసీఆర్ మరోసారి సీఎం అవుతారని అంటున్నారు. ఇది ప్రజల మాట అని



మైకుల్లో గట్టిగా చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని బీఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి చేస్తున్నారు. మాజీ మంత్రులు ప్రజల్లో ఉంటూనే వ్యతిరేక ఓటు చీలిపోకుండా తటస్థులు తమవైపు తిప్పుకునేలా ప్రచార వ్యూహాన్ని రచిస్తున్నారు.

2లో..

## గ్రూప్-1 అభ్యర్థులకు భారీ ఊరట

### - నియామకాలు సక్రమమేనని తేల్చి చెప్పిన హైకోర్టు!



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో గత కొంత కాలంగా ఉత్కంఠ రేపుతున్న గ్రూప్-1 నియామకాల ప్రక్రియపై ఎట్టకేలకు న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది. ఈ వివాదంలో తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ భారీ ఊరట లభించింది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ఫలితాలు, ర్యాంకుల విషయంలో గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును కొట్టేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ సంచలన తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న 563 మంది

2లో..

## 4 వారాల్లో రెగ్యులర్ డీజీపీని నియమించండి

### - డీజీపీ శివధర్‌రెడ్డి నియామకంపై సుప్రీం కీలక తీర్పు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పోలీస్ బాస్‌గా శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని తెలంగాణ హైకోర్టు సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలని పిటిషన్ దాఖలు చేయగా.. దానిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

2లో..



## బొగ్గు గనిలో పేలుడు

### - 16 మంది మృత్యువాత

**షిల్లాంగ్ (ప్రశ్న న్యూస్)** మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్గె ప్రాంతంలోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, 16 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. వివరాలు ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు



2లో..

# విపక్షాలపై నిప్పులు చెరిగిన మోడీ

ప్రధాని మోడీ చురకలు అంటించారు. అనంతరం అభివృద్ధి చెందిన దేశాలకు వృధ్ధాప్యం వస్తుంటే, మన దేశానికి మాత్రం యవ్వనం వస్తోందన్నారు. ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన ప్రతిభావంతులైన సమూహాలలో మనదీ ఒకటన్నారు. ప్రపంచ సంఘర్షణల సమయంలో భారతదేశం ఒక ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు.భారతదేశం అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం యొక్క ప్రత్యేక కలయికను కలిగి ఉందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. ప్రపంచం మొత్తం ప్రపంచ దక్షిణాది గురించి మాట్లాడుతుందని, భారత్ ప్రపంచ దక్షిణాదికి స్వరంగా మారిందన్నారు. గతంలో భారత్ తో ఒప్పందాలు చేసుకోవడానికి ఏ దేశం సిద్ధంగా లేదని, కానీ ఇవాళ యూరప్, అమెరికా ఒప్పందాలు చేసుకున్నాయని గుర్తుచేశారు. తన మాటల్ని నమ్మకపోతే గతంలో ఎర్రకోట వద్ద ప్రధానులు చేసిన ప్రసంగాలను పరిశీలించాలన్నారు.వారికి ఎటువంటి ఆలోచన, దార్శనికత, ప్రణాళిక లేదనేదనేది అర్థమవుతోందనంటూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. వారి చెత్తను శుభ్రం చేయడమే తన పని అని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం భారత్ సంస్కరణల దిశగా పయనిస్తోందని, మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ప్రపంచం ఆసక్తిగా ఉందని తెలిపారు. అమెరికా వాణిజ్య ఒప్పందం తర్వాత, ప్రపంచం స్థిరత్వంతో పాటు మన వేగాన్ని కూడా గుర్తిస్తుందన్నారు. ఈ ఒప్పందం యువతకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ప్రపంచ మార్కెట్ వారి కోసం తెరిచామన్నారు.

# కల్తీ నెయ్యిపై ఏకసభ్య కమిటీ

నివేదికలో కల్తీ లేదని ఎక్కడా చెప్పలేదు. అయినా, కల్తీ జరగలేదని ఎదురుదాడి చేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్రంలోని భక్తులందరికీ ఒక సామాన్య భక్తుడిగా విజ్ఞప్తి చేస్తున్నా. దేవునికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాలి. ఈ దోషులను కఠినంగా శిక్షిస్తాం. ఏకసభ్య కమిషన్ వేసి సమగ్ర విచారణ జరిపిస్తాం. ఇప్పటివరకు ఉన్న నివేదికలన్నీ ఆ కమిషన్ ముందు ఉంచుతాం. అవసరమైతే కోర్టులోనూ అదనపు సమాచారం సమర్పిస్తాం. ఇది దేవుడిచ్చిన బాధ్యత, దైవ కార్యం. ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తాం” అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### దేవుడితో పెట్టుకోవద్దు.. ఇది దుర్మార్గమైన అపచారం

వైసీపీ నేతలకు దేవుడిపై విశ్వాసం లేకపోవచ్చుని, కానీ విశ్వాసం ఉన్న కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే హక్కు వారికి లేదని చంద్రబాబు హెచ్చరించారు. “అంతర్వేదిలో రథం తగలబడితే కందిరీగలు కొరికాయని, ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే ‘అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి’ అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు. విశ్వాసం లేకపోతే దేవుడి జోలికి రావొద్దు. దేవుడి పవిత్రతను దెబ్బతీయడం దుర్మార్గం. చరిత్రలో ఇప్పటివరకు శ్రీ వెంకటేశ్వర స్వామి జోలికి ఎవరూ రాలేదు. బ్రిటిష్ వాళ్లు కూడా స్వామివారి సంప్రదాయాలను గౌరవించి, మరింత అభివృద్ధి చేశారు. అలాంటిది మీరు చేసిన ఈ పని దుర్మార్గమైన అపచారం” అని ఆయన తీవ్రంగా ఖండించారు.

### సీఎంగా బాధ్యతలు చేపట్టగానే ప్రక్షాళన

తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి ప్రాధాన్యతగా పరిపాలన, దైవ కార్యాల ప్రక్షాళనపై దృష్టి సారించానని చంద్రబాబు వివరించారు. “ముఖ్యమంత్రిగా నా కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఒక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించడం నా మొదటి సంతకం. మానవ సేవ కన్నా ముందు మాధవ సేవ ముఖ్యమని భావించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తిరుమల ప్రక్షాళన కోసం టీటీడీ ఈఓగా శామలరావును నియమిస్తూ రెండో సంతకం చేశాను. ఈ రెండు పనులు పూర్తి చేశాకే ఇతర కార్యక్రమాలు చేపట్టాను” అని ఆయన తెలిపారు. అనంతరం తిరుమలలో పరిస్థితులను సమీక్షించి, కల్తీ జరుగుతోందన్న అనుమానంతో నెయ్యి శాంపిళ్లను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డీడీబీ)కు పంపించామని, ఆ నివేదికలోనే కల్తీ వాస్తవాలు బయటపడ్డాయని స్పష్టం చేశారు.

### 2022లోనే నివేదిక.. అయినా తొక్కిపెట్టారు

ఈ కల్తీ వ్యవహారం కొత్తగా బయటపడింది కాదని, 2022లోనే గత వైసీపీ ప్రభుత్వానికి దీనిపై నివేదిక అందిందని చంద్రబాబు సంచలన విషయాలు వెల్లడించారు.”2022లో సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ జరుగుతోందని చాలా స్పష్టంగా ఉంది. కానీ, ఆ నివేదికను వాళ్లు ఉద్దేశపూర్వకంగా తొక్కిపెట్టారు. యథేచ్ఛగా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించారు” అని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ఏర్పాటైన సిట్ విచారణలో మరింత భయంకరమైన నిజాలు బయటపడ్డాయని, నెయ్యి తయారీలో పామాయిల్, ప్రమాదకర రసాయనాలు, చివరికి జంతువుల కొవ్వు (యానిమల్ ఫ్యాట్) కూడా వాడుతున్నట్లు తేలిందని ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

### గత ఐదేళ్లలో హిందూమతంపై దాడి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై దాడులు పరాకాష్టకు చేరాయని చంద్రబాబు విమర్శించారు. “ఒకప్పుడు ఇదే అసెంబ్లీలో తిరుమల రెండు కొండలే, ఏడు కొండలు కాదని మాట్లాడినప్పుడు మేం వ్యతిరేకించాం. విజయనగరంలో రాముడి విగ్రహం తల నరికివేస్తే, అక్కడికి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలనుకున్న నాపైనే కేసు పెట్టారు. అంతర్వేదిలో రథం తగలబడితే ఎలుకలు కొరికాయని చెప్పారు. ఆంజనేయుడి విగ్రహాన్ని పగలగొడితే ‘అదో బొమ్మే కదా, ఇంకోటి పెట్టుకోండి’ అని అప్పటి పాలకులు ఎంతో గర్వంగా మాట్లాడారు. ఇవన్నీ చేస్తూ, తిరిగి మాపైనే నిందలు వేశారు” అని ఆయన మండిపడ్డారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామిపై వైసీపీకి పగ

2022లోనే తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడుతున్న విషయం వెలుగులోకి వచ్చిందని పవన్ చెప్పారు. అయినా ఆ రిపోర్టును తొక్కిపెట్టి ఆ అపచారాన్ని కంటిన్యూ చేశారని మండిపడ్డారు. ఇందులో వేరే మతస్తుల ప్రమేయం లేదని పవన్ చెప్పారు. లక్షల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. కల్తీ పామాయిల్‌తో చేసిన లడ్డూలనే అయోధ్య రాముడి ఆలయానికి కూడా పంపించారని మండిపడ్డారు. ఇప్పటి వరకు వచ్చి అన్ని రిపోర్టుల్లో లడ్డూల్లో వాడినది అసలైన నెయ్యి కాదని చెబుతున్నాయని పవన్ తెలిపారు. అయితే దాన్ని పట్టించుకోకుండా తమకు క్లీన్ చిట్ ఇచ్చేశారని ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. అంతే కాకుండా తాము క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఇది ఆశ్చర్యంగా ఉందని ఎద్దేవా చేశారు. వీళ్లకు పూర్తిగా దేవుడిపై నమ్మకం లేదని, ధర్మంపైనే విశ్వాసం లేదని ఆరోపించారు. అందుకే ఇలాంటి అడ్డగోలు వాదన చేస్తున్నారని అన్నారు. ఇందులో తాము రాజకీయాలు చేయడం లేదని పవన్ వివరించారు. రాజకీయం చేయాలనుకుంటే ఎన్నికల టైంలో ఇలాంటి అంశాలు బయటకు చెప్పేవాళ్లమని అన్నారు. కానీ వచ్చిన రెండు నెలలకే దీన్ని ఎందుకు బయట పెడతామని ప్రశ్నించారు. గతంలో దేవాలయాలపై జరిగిన దాడుల విషయంలో కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామే తప్ప, రాజకీయంగా వాడుకోవాలని లేదన్నారు. ఈ విషయాన్ని ఇక్కడితో వదిలిపెట్టేది లేదని పవన్ వార్నింగ్ ఇచ్చారు. ఇందులో ఉన్న వారందర్నీ దోషులుగా న్యాయస్థానం ముందు, ప్రజల ముందు నిలబెడతామన్నారు. జరిగిన తప్పునకు క్షమాపణలు చెప్పకుండా క్లీన్ చిట్ ఇచ్చారని ప్రచారం చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిష్ ఆయిల్, జంతు కొవ్వులు కలిసి అవకాశం ఉందని కూడా రిపోర్టుల్లో ఉందని తెలిపారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు. ఎంతో ఆలోచించి ఈ విషయాన్ని ప్రజల ముందు ఉంచామనిపేర్కొన్నారు. ఈ విషయంలో అందరం ఒకే నిర్ణయంపై ఉన్నామని, ఈ తప్పు చేసిన వారంతా ఏడు కొండ స్వామికి క్షమాపణలు చెప్పే వరకు వదిలి పెట్టేది లేదన్నారు. భగవంతుడి ముందు వారందరూ మోకరిల్లేలా చేస్తామని స్పష్టం చేశారు.

# 4 వారాల్లో రెగ్యులర్ డీజీపీని నియమించండి

జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా వాదనలు విని విచారణను ముగించింది. ఈ క్రమంలోనే పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను 4 వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ డీజీపీ నియామక ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ సర్కార్ కలిసి సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది.

ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. 4 వారాల్లో డీజీపీ నియామకంపై యూపీఎస్సీ తగిన సిఫారసులు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అధికారుల యోగ్యత ఆధారంగా ఈ సిఫారసులు ఉండాలని స్పష్టం చేసింది. ప్రతిపాదిత డీజీపీల పేర్లను యూపీఎస్సీకి సరైన సమయానికి పంపించడంలో తెలంగాణ సహా దేశంలోని చాలా రాష్ట్రాలు ఆలస్యం చేస్తున్నాయని తేల్చి చెప్పింది. ఇలా రాష్ట్రాలు చేస్తున్న ఆలస్యం కారణంగా మెరిట్ ఉన్న అధికారులకు అన్యాయం జరుగుతోందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. తాత్కాలిక డీజీపీలను నియమించే పేరుతో రెగ్యులర్ డీజీపీని రాష్ట్రాలు నియమించడం లేదని రాష్ట్రాలు ప్రతిపాదనలు ఆలస్యం చేస్తే త్వరగా ప్రతిపాదనలు పంపాలని అన్ని రాష్ట్రాలకు యూపీఎస్సీ లేఖలు రాయాలని హితవు పలికింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు సకాలంలో పంపించకపోతే యూపీఎస్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. డీజీపీల నియామకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించకపోతే తగిన పరిణామాలు ఎదుర్కొక తప్పదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరికలు చేసింది.

# గర్భిణీలకూ ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ ఇంజెక్షన్

**-కిందటేడు బాలింతలకు మాత్రమే పంపిణీ**

**-ఒకటి లేదా రెండు ఇంజెక్షన్లతో రక్తహీనత పరిష్కారం!**

**ఆసుపత్రులకు ఉచిత రవాణా సదుపాయం**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.**



అమరావతి (ప్రశ్న న్యూస్) రక్త హీనత సమస్య కలిగిన గర్భిణులకు కూడా ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్సీఎం) ఇంజక్షన్ ఇవ్వనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం బాలింతలకు మాత్రమే ఇచ్చే ఈ ఇంజక్షన్ను త్వరలో గర్భిణీలకు కూడా ఉచితశీగా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. హీమోగ్లోబిన్ పది అంతకంటే తక్కువగా ఉన్న వారికి మాత్రమే ఇచ్చే ఈ ఇంజక్షన్వల్ల హీమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుందని, ప్రసవంపరంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుకుండా ఉంటాయని మంత్రి నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంజెక్షన్ అవసరమైన గర్భిణులకు ఉచిత రవాణా (తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్) సౌకర్యాన్ని కూడా కల్పిస్తారు.

### తొలుత బాలింతలకు మాత్రమే

కిందటేడాది సెకండరీ ఆసుపత్రుల్లో ప్రసవించిన వారిలో రక్తహీనత సమస్య కలిగిన 53,500 మందికి నిర్దిష్ట ప్రమాణాలు అనుసరించి ఈ ఇంజెక్షనను ఇచ్చారు. ఒక్కొక్క ఇంజెక్షన్ ధర రూ 1,478. 40. ఈ సారి గర్భిణుల్లో 18,950 మందికి కూడా ఈ ఇంజెక్షన్ను ఇచ్చేందుకు కేంద్రం ఆమోదించింది. వీరితోపాటు యధావిధిగా 53,500 మంది బాలింతలకు ఈ ఇంజెక్షన్ ను ఇస్తారు.

### వ్యయప్రయాసలు తగ్గింపు

వాస్తవానికి గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత సమస్య కలిగిన వారికి “ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ను ఇస్తున్నారు. రక్తహీనత లోపాన్ని అనుసరించి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లను 7–10 మధ్య ఇస్తున్నారు. దీనివల్ల గర్భిణులు పలుమార్లు అసుపత్రులకు రావాల్సి వస్తోంది. వీటిని తగ్గించే ఉద్దేశంతో “ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్’న్ను కూడా గర్భిణులకు ఇవ్వాలని కేంద్రం సూచించింది.

### జిల్లాలకు ఇంజక్షన్ల సరఫరా

బాలింతల కేటగిరిలో 53,500 ‘ఎఫ్సీఎం’ల ను జిల్లాలకు పంపించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి సీహెచ్సీకి 80, ఏరియా ఆసుపత్రికి 175, జిల్లా ఆసుపత్రులకు 400 చొప్పున ఈ ఇంజెక్షన్లను జిల్లాలకు పంపారు. గర్భిణులకు కూడా ఇచ్చేందుకు కేంద్రం కేటాయించిన 18,500 ఇంజెక్షన్లను త్వరలో జిల్లాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. గర్భిణులకు ఈ ఇంజెక్షన్ ఎలా ఇవ్వాలన్న దానిపై త్వరలో జిల్లాలకు మార్గదర్శకాలు వైద్య ఆరోగ్య శాఖ పంపనుంది. ఎఫ్సీఎం ఇంజక్షన్ ఇచ్చిన వారికి హిమోగ్లోబిన్ స్థాయి రెండు శాతం నుంచి మూడు శాతం వరకు పెరిగిందని అధికారులు తెలిపారు.

# కంటోన్మెంట్ దూకుడు, “మాధవరం ఎస్టేట్స్” నోటిసులు

**గతంలో మాధవరం ఎస్టేట్స్ కి నోటిసులు జారీ చేసిన స్పందించని బడా బాబులు**

**నగరంలో ఓ ఎమ్మెల్యే ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన “మాధవరం ఎస్టేట్స్” జాదూ నిర్మాణం**

**దొడ్డి దారిన జిహెచ్ఎంసి అధికారులు భారీ నిర్మాణానికి ఫూల్ సపోర్ట్**

**నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఇవో “మాధవరం ఎస్టేట్స్”ఉక్కు పాదం తప్పేటట్లులేదు.?**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) జంటనగరాల్లో నిర్మాణ జాదు గాండ్లు ఎక్కువైపోయారు. హైదరాబాద్ నగరంలో భూమి ధర లక్షల రూపాయలు పలుకుతోంది.మూడు, నాలుగు దశాబ్దాల క్రితం కొనుగోలు చేసిన ప్లాట్లను అధికార బలం,గూండాయిజం తప్పుడు దస్తావేజులు సృష్టించి మాయ చేస్తున్న మొనగాళ్లు జంటనగరాల్లో కోకొల్లలుగా దర్శనమిస్తారు.

ఇక మరి కొందరు అయితే ఏకంగా ప్రభుత్వ స్థలాలను సైతం ప్రైవేట్ జాగ అంటూ పత్రాలు సృష్టించి భహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ఈనేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు అధికారులు గతంలో ఓల్డ్ బోయిన్ పల్లి కళ్యాణ్ థియేటర్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భవనానికి నోటీసులు జారీ చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసిన సదరు వ్యక్తి ఒత్తిడి పెంచడంతో మరోసారి మాధవరం ఎస్టేట్స్ పై చర్యలకు రంగం సిద్ధం చేసింది కంటోన్మెంట్ బోర్డు .కంటోన్మెంట్ ఆరోవార్డు, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌ల సరిహద్దులో వెలిసిన మాధవరం ఎస్టేట్స్ పై చర్యలకు బోర్డు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. కంటోన్మెంట్ పరిధిలోని స్థలంలోకి చొచ్చుకు వచ్చిన ఈ కాంప్లెక్స్‌కు సంబంధించి బోర్డు నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ బోర్డు అధికారులు మూడేళ్ల క్రితమే నోటీసులు జారీ చేయడంతో పాటు,సదరు భవనం గోడలకు సంబంధిత నోటిసులు (ప్రతులను) అంటించారు.అయినప్పటికీ యజమానులు సదరు నిర్మాణాన్ని యధావిధి.గా కొనసాగించారు. ఇటీవల నగరంలోని ఓ ఎమ్మెల్యే మాధవరం ఎస్టేట్స్‌పై బోర్డు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. బోర్డు పరిధిలోని స్థలంలో చేపట్టిన నిర్మాణంపై చర్యలు ఎందుకు తీసుకోలేదని రాతపూర్వక ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బోర్డు అధికారులు మరోసారి నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు.తమ పరిధిలోకి వచ్చే స్థలంలో భవన నిర్మాణ అనుమతులు ఎలా ఇచ్చారంటూ జీహెచ్ఎంసీ అధికారులకి కూడా లేఖ రాశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని లేఖలో పేర్కొన్నారు.ఇదిలా ఉండగా మాధవరం ఎస్టేట్స్‌కు జీహెచ్ఎంసీ అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.? కంటోన్మెంట్ అధికారుల తాజా నోటీసులతో మార్టిగేజ్‌ను రిలీజ్ చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం.కోట్ల రూపాయలతో భారీ నిర్మాణం చేపట్టి,అదిగాక కొంతమంది కొనుగోళ్లు చేయడమే కాకుండా ప్రస్తుతం “మాధవరం ఎస్టేట్స్”లో నివాసం ఉంటున్నట్లు సమాచారం.ఒకవేళ బోర్డు అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు కలిసి చర్యలు తీసుకుంటే పరిస్థితి ఏంటి ? కాలమే సమాధానం చెప్పాలి.

# బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధం

తాకట్టు పెట్టి, పరస్పర ప్రయోజనాల కోసం ఈ రెండు పార్టీలు పని చేస్తున్నాయని, అందుకే బీఆర్ఎస్ నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, ఫోన్ ట్యాపింగ్ వంటి కీలక అంశాలను ప్రస్తావిస్తూ.. బీజేపీ నేతలు ఢిల్లీలో ఒక మాట, గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు తమ అక్రమ సంపాదనను బీజేపీ నేతలకు చేరవేస్తున్నారని, దానికి ప్రతిఫలంగా బీజేపీ ప్రభుత్వం వారిపై ఎలాంటి విచారణ జరగకుండా అడ్డుకుంటుందని ఆయన విశ్లేషించారు. రాష్ట్ర సంపదను దోచుకున్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రజల సొమ్మును కక్కిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. కాళేశ్వరం రిపోర్టు పంపి ఆరు నెలలు అయినా చర్యలు తీసుకోలేదన్నారు.బీజేపీ ఎంపీలు, నేతలు కేవలం ప్రచారానికే పరిమితమయ్యారని, తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కుల గురించి కేంద్రం వద్ద నోరు మెదపడం లేదని సీఎం విమర్శించారు. బీఆర్ఎస్‌తో ఉన్న లోపాయికారి ఒప్పందం వల్లే బీజేపీ నేతలు రాష్ట్ర ప్రయోజనాల కంటే వారి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన పాలన అందిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను కూడా రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. అక్షింతలు వేసే వారు ఒకవైపు, అభివృద్ధి చేసే వారు మరొకవైపు ఉన్నారని, ప్రజలు ఎవరిని ఎంచుకోవాలో నిర్ణయించుకోవాలని సూచించారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఆ అప్పులను తీర్చుకుంటూనే తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ క్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎవరూ సమ్మక్క జాతరకు హాజరు కాలేదన్నారు. గతంలో భద్రాచలం విషయంలోనూ అలాగే చేశారని అన్నారు.

# గ్రూప్-1 అభ్యర్థులకు భారీ ఊరట

గతంలో ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్, మార్చి 10న వెలువరించిన తుది మార్కుల జాబితాను , మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ జాబితాను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సమాధాన పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో అన్ని పేపర్లను తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా సాధ్యం కాకపోతే పరీక్షను మళ్లీ నిర్వహించాలని సింగిల్ జడ్జి ఆదేశించారు. అయితే ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సమగ్ర విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేస్తూ నియామకాలు సక్రమమేనని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణలో ఎక్కడా అవకతవకలు జరిగినట్టు ఆధారాలు లేవని ప్రక్రియ పారదర్శకంగానే జరిగిందని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది.

**కోర్టులో కీలక వాదనలు** విచారణ సందర్భంగా టీజీపీఎస్సీ తరఫున అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. మూల్యాంకనంలో ఎటువంటి తప్పులు జరగకూడదనే ఉద్దేశంతో ప్రతి పేపర్‌ను ఇద్దరు వ్యక్తుల చేత మూల్యాంకనం చేయించినట్టు ఆయన కోర్టుకు వివరించారు. పరీక్షా కేంద్రాల సంఖ్య పెరగడం, పరిపాలనాపరమైన వెసులుబాటు కోసమే ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్లు జారీ చేశామని, ఇందులో ఎటువంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా పరీక్షల్లో కాపీయింగ్ జరిగినట్టు ఎటువంటి ఆరోపణలు లేవని ఆయన గుర్తు చేశారు.

అభ్యర్థుల తరపున వాదించిన సీనియర్ న్యాయవాది డి ప్రకాష్ రెడ్డి, పరీక్షల్లో అర్హత సాధించలేని వారే కోర్టుకు ఆశ్రయించారని ఆరోపించారు. రెండు హాల్‌టికెట్ల విధానం గురించి పరీక్షకు ముందే కమిషన్ వెల్లడించినప్పకీ, అప్పుడు స్పందించని అభ్యర్థులు ఫలితాలు వచ్చాక అభ్యంతరాలు తెలపడం చెల్లదని ఆయన వాదించారు.ఈ తీర్పు జనవరి 22నే వెలువడాల్సి ఉన్నప్పటికీ తీర్పు కాపీ సిద్ధం కాకపోవడంతో ధర్మాసనం దీనిని వాయిదా వేసింది. ఎట్టకేలకు గురువారం వెలువడిన ఈ తీర్పుతో 563 మంది అభ్యర్థుల కుటుంబాల్లో ఆనందం నెలకొంది. 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు నిర్వహించిన ఈ మెయిన్స్ పరీక్షపై పడిన న్యాయపరమైన చిక్కులను తాజా తీర్పుతో వీడిపోయాయి.

# వచ్చేది బీఆర్ఎస్ సర్కారే, సీఎం అయ్యేది కేసీఆరే!

అభివృద్ధిని విస్మరించి, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సర్కారు కళ్లు తెరిచేలా తీర్పు ఇవ్వాలని ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు.

**హార్వర్డ్ వెళ్తే జ్ఞానం పెరుగుతుంది కానీ..** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహించిన ప్రచార సభలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పుట్టుకతో అజ్ఞానం ఉంటే ఏ విద్య నేర్చుకున్నా జ్ఞానవంతులు కాలేరని అందుకు రేవంత్ రెడ్డి నిదర్శనమని విమర్శించారు. హార్వర్డ్ యూనివర్శిటీకి వెళ్తే సామాన్యులకు జ్ఞానం పెరుగుతుందని, కానీ రేవంత్ రెడ్డికి ఉన్న కొద్దిపాటి జ్ఞానం కూడా పోయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి బాధ్యతాయుతంగా మాట్లాడాల్సింది పోయి, కేవలం బూతులు, అసభ్య పదజాలంతో రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. నల్గొండ పర్యటనలో రూల్స్‌కు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారని, ముఖ్యమంత్రి వస్తే జిల్లాకు ఏదైనా కొత్త ప్రకటన చేస్తారని ఆశించిన ప్రజలకు కేవలం రోత మాటలే మిగిలాయని జగదీష్ రెడ్డి ఆరోపించారు. రెండేళ్ల పాలన ముగుస్తున్న సీఎం సంస్కారహీనత పెరుగుతోందని, కాంగ్రెస్ తన మాయమాటలతో ప్రజలను నట్టేట ముంచిందని ఆయన విమర్శించారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను ప్రజలు జాతిపితగా భావిస్తుంటే, రేవంత్ రెడ్డికి మాత్రం చంద్రబాబు, సోనియాగాంధీలే జాతిపితలని, రేపు మోడీ కూడా ఆయనకు జాతిపిత అవుతారేమో అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

**ఉచిత ప్రయాణం పేరుతో పురుషులపై భారం: కేటీఆర్** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రెండేళ్లలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నిస్తూనే, మహిళలకు ఉచిత బస్ అని పురుషులపై భారం మోపారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో పెన్షన్లు నాలుగు వేలు పెంచుతామని చెప్పి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం విద్యార్థినులకు ఫ్రీ స్కూటీలు ఇస్తామని చెప్పి లూటీ చేస్తోందని ధ్వజమెత్తారు. కేవలం తనపై ఉన్న కోపంతో సిరిసిల్ల జిల్లాను రదదు చేస్తామనడం రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలకు నిదర్శనమని ఆరోపించారు. కేసీఆర్ కిట్లను తొలగించడాన్ని తప్పుపట్టిన ఆయన, పేర్ల మీద అభ్యంతరం ఉంటే ఇందిరమ్మ కిట్ అని పెట్టుకోవాలని సూచించారు. అంతే కానీ పథకాన్ని నిలిపివేసి పేదల పొట్ట కొట్టవద్దని సూచించారు. మళ్లీ కేసీర్ ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. జ్యోతి నగర్ అభ్యర్థిని గెలిపిస్తే ఆ వార్డు దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని అన్నారు.

**బంగారం పెరిగింది కానీ కల్యాణ లక్ష్మి అందలేదు: హరీష్** గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గడువు విధించారు. ఒకప్పుడు పందుల నిలయంగా ఉన్న గజ్వేల్ ఆసుపత్రిని కేసీఆర్ హయాంలో అద్భుతంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. బాగా చూసుకున్న వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇవ్వలేదు కానీ బయట బంగారం ధర మాత్రం భారీగా పెరిగిందన్నారు. రైతు బంధు నిధులపై సీఎం చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఫిబ్రవరి 11వ తేదీలోపు రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు జమ చేయకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి కేవలం తిట్లు తప్ప అభివృద్ధి చేయడం తెలియదని అన్నారు. రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేసుకొందామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

# బొగ్గు గనిలో పేలుడు

కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన ‘ర్యాట్–హోల్’ మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# ఆరోగ్యంతోనే అభివృద్ధి

# జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**యల్లమంద గ్రామంలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ప్రారంభోత్సవం**

**జిల్లా వ్యాప్తంగా గ్రామ సచివాలయాలలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం**



నరసరావు పేట (ప్రశ్న న్యూస్) ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. ఆరోగ్యంగా బ్రతకడానికి వ్యాప్తిలో ఉన్న సీజనల్ వ్యాధులు, జీవన విధాన వ్యాధులపై అవగాహన కలిగి ఉండటం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇప్పటికే వ్యాధుల బారిన పడిన వారు తమ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించేందుకు జిల్లాలో నేటి నుంచి స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. యల్లమంద గ్రామంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుతో కలిసి స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో కలెక్టర్ కృతిక శుక్లా ప్రారంభించారు. పుట్టిన ప్రతి బిడ్డనీ అంగన్వాడీల్లో నమోదు చేయాలని, ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారం క్రమం తప్పకుండా అందించాలన్నారు. ప్రజలు అందరూ ఎప్పటికప్పుడు గ్రామాల్లోకి వచ్చే 104 వాహనాల వద్ద వైద్య పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్య పరిస్థితిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తీసుకోవాల్సిన ఆహారంపై పాఠశాలల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బాలికల్లో కనిపించే రక్త హీనత, చూపు సమస్యలు నివారించేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి 21 మంది విద్యార్థులకు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ పేదరికం, అవగాహన లేమి, పారిశుద్ధ్య లోపాలు వంటివి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు ఆరోగ్య జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ రవి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, ఎంపీడీవో కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ, గ్రామాన ఆరోగ్య దర్శిని

కలెక్టర్ ఆదేశాల ప్రకారం గురువారం ఉదయం జిల్లాలోని అన్ని గ్రామ సచివాలయాల వద్ద స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామస్తులతో సమావేశం నిర్వహించి, ఆరోగ్య కర జీవన విధానంపై అవగాహన కల్పించారు.

# ప్రభుత్వ సేవల ద్వారా ప్రజా అభిప్రాయం మెరుగుపడాలి

**చిత్తశుద్ధితో పనిచేసి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలి**

**కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల (ప్రశ్న న్యూస్) ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల ద్వారా ప్రజా అభిప్రాయం (పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్) మెరుగుపడేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల వారి సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి వ్యవస్థల ద్వారా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర స్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖ చివరి స్థానంలో ఉండటం అత్యంత బాధాకరమని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్యాపిలి, డోన్, కోవెలకుంట్ల, బనగానపల్లె ప్రాంతాలు వెనుకబడి ఉండటంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పారదర్శకతతో, జవాబుదారీతనంతో సేవలు అందిస్తున్నప్పటికీ, ప్రజలకు అందే సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట అందిస్తున్న సేవల వివరాలతో కూడిన పెద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అవినీతికి పాల్పడినట్లయితే ఫిర్యాదు చేయడానికి సంబంధించిన ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, గ్రామ పంచాయతీ సేవలు వంటి అంశాలలో జిల్లాను మరింత మెరుగైన స్థానంలో నిలపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ పరిధిలో ప్రతి బస్ స్టేషన్లో ప్రయాణికులకు అవసరమైన టాయిలెట్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ను ఆదేశించారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలు కూడా ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు కలెక్టర్ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లాగిన్ ను స్వయంగా ఓపెన్ చేసి, వివిధ శాఖలకు సంబంధించిన ప్రజల అభిప్రాయం కోసం అడిగే ప్రశ్నలను చదివి వినిపిస్తూ, వాటి ఆధారంగా ప్రజా సంతృప్తి పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ రజియా సుల్తానా, జిల్లా సరఫరాల అధికారి రవిబాబు, డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, డీఎల్డీఓ శివారెడ్డి, జిల్లాలోని 13 మండలాల సబ్ రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని గెలిపిస్తే రూ.500 కోట్లు తీసుకొస్తాం

అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని పరికరాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అవసరమైన సిబ్బందిని నియమించడం లేదని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హుజూరాబాద్ అభివృద్ధికి పైసా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మినీ స్టేడియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అన్ని రకాల పన్నులు పెంచుతారని ఆరోపించారు. రాబోయే బడ్జెట్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఇతర హామీల్లాగే ఇదీ ఉందని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మాత్రమే తెలంగాణకు ఇళ్లు వచ్చాయని అన్నారు. కేసీఆర్కు, ఆయన కుటుంబానికి చర్లపల్లి జైలులో రెండు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి కూడా కదిలించలేకపోయారని అన్నారు.

### కిషన్ రెడ్డి, నేను కలిసి నిధులు తీసుకొచ్చాం

తెలంగాణలోని గ్రామపంచాయతీలకు కేంద్రం నుంచి రూ.259 కోట్ల నిధులు తీసుకువచ్చామని బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కిషన్ రెడ్డి, తాను నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ నిధులు తెచ్చామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలతో సరిపెట్టదని, కిందిస్థాయి వరకు నిధులు చేరుతాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నిధులు ఇంతటితో ఆగవని, దశలవారీగా వస్తూనే ఉంటాయని అన్నారు. అభివృద్ధి చేసే పార్టీలకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## ప్రలోబాల పర్వం పురపాలక సంఘం ఎన్నికలలో

# యువకులకు మాంసం, మద్యంతో దావత్

**ఓటు పక్కదారి పట్టకుండా ముందస్తు చర్యలు**

**కాలనీలో నేతల హామీల వర్షం**

**డబ్బు, మద్యంతో ఓటర్లకు ఎర**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) పురపాలక సంఘం ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. పురపాలక సంఘం ఎన్నికలు షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఆశావహులు ప్రచారాలు ప్రారంభించారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు, పార్టీ ఆశావహులు వార్డులలో ఉన్న యువకులకు దావత్లు ఇస్తున్నారు. ముందు మందు పార్టీలు, తర్వాత ఓటుకు నగదు ఇస్తామని ఒప్పందాలు చేసుకుంటున్నారు. పురపాకలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు యువకులకు మాంసం, మద్యంతో గాలం వేస్తు యువతను మచ్చిక చేసుకుంటున్నారు. కొంతమంది నాయకులు వైన్స్ దుకాణాల యాజమానులతో మాట్లాడి తమ వార్డు ఓటర్ల అభ్యర్థుల పేర్లు చెప్తే వారికి మద్యం ఇవ్వాలని ఒప్పందాలు చేసుకుంటున్నారు.

### పెద్దలకు హామీల వర్షం..



పురపాలక ఎన్నికలలో ఆయా వార్డులలోని ఓటర్లు చెప్పే ప్రతి పని చేస్తామని పోటీ చేసే అభ్యర్థులు కాలనీ పెద్దలకు హామీలు ఇస్తున్నా రు. తాము గెలిచిన పెత్తనం అంత మీదనేనని మీరు ఎలా చెబితే అలా నడుచుకుంటానని జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. పురకపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల్లో అభ్యర్థులు హామీలు ఇస్తూ ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు బీజీగా ఉన్నారు. ఎన్నికల బరిలో దిగిన వ్యక్తులు ఓటుకు నోటు ఇవ్వనున్నట్లు సమాచారం.

# గడ్డం సతీష్ 14 యేండ్ల ప్రస్థానం



**సుందర్ కల్లూరి**
**( ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)**

గడ్డం సతీష్.. ఈ పేరు వినగానే అందరికీ "జై శ్రీరామ్" అనే పిలుపే వినిపిస్తుంది. హిందూ ధర్మం పట్ల తనకున్న అమితమైన భక్తి శ్రీరామనవమి, హనుమాన్ జయంతి రోజు ఘనంగా నిర్వహించే శోభయాత్రలో కాషాయపు జెండై ఎగురుతుంది. ఆ భక్తే నమ్మిన సిద్ధాంతాలతో బిజెపి పార్టీలో క్రియాశీలకంగా 14యేండ్లుగా పార్టీ జెండా మోసేలా చేసింది. పార్టీ పెద్దలు ఏ పిలుపిచ్చినా సరే వానర సైన్యంలా కదిలేలా చేసింది. విద్యార్థి దశనుంచే గడ్డం సతీష్ సేవా దృక్పధం కలిగి ఉండటం విశేషం, ఆపదలో సతీషన్నా అంటూ వచ్చినవారికి నేనున్నానంటూ కొండంత అండగా ఉండే సోదర భావాన్ని అప్పటి ముషీరాబాద్ ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్ నిశితంగా గమనించేవారు. హిందూ ధర్మం పట్ల అంకితభావం కలిగిన గడ్డం సతీష్ ని ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్ పిలిపించి నీలాంటి సైనికులు బిజెపి పార్టీలో ఉండాలంటూ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలా మొదలైన తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులను ఎదురుకుంటూ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ, హిందూ ధర్మం పట్ల అందరికీ అవగాహన కలిగిస్తూ, బిజెపి పార్టీ యొక్క గొప్పతనం వివరిస్తూ, పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని 2025వ సంవత్సరంలో రాంనగర్ డివిజన్ కి అధ్యక్షుడిగా పార్టీ బాధ్యతలు చేపట్టడం జరిగింది. రాంనగర్ డివిజన్ లో అధ్యక్షుడి హోదాలో పార్టీ గెలుపు కోసం క్యాడర్ ను బలోపేతం చెయ్యడంలో తన మార్క్ చూపించారు. సతీష్ కార్య దక్షత, చురుకైన మాటలు, ప్రతిపక్షాల మీద చేసే ఘాటైన విమర్శలు, స్థానిక అభివృద్ధి కోసం చేస్తున్న కృషి చూసి అనతి కాలంలోనే డివిజన్ ప్రజలు నుండి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే రాంనగర్ డివిజన్ అధ్యక్షుడిగా గడ్డం సతీష్ సక్సెస్ అయ్యారనే చెప్పొచ్చు. ఈ మధ్యకాలంలో జరిగిన జీహెచ్ఎంసి డీలిమిటేషన్ కింద, రాంనగర్ను చిక్కడపల్లి నుండి బాగ్ లింగంపల్లితో కలిపి కొత్త డివిజన్గా ఏర్పరచారు, దీనిపై హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలైన నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ ఎన్నికలు, అభివృద్ధి పనుల్లో ఇంకా రాంనగర్గానే ఉపయోగించబడుతుంది. రాంనగర్ డివిజన్ లో సతీష్ కు ప్రజల్లో అనూహ్యంగా మద్దతు పెరుగుతుంది. ఒకదశలో కాబోయే కార్పొరేటర్ అంటూ సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అవుతూ ఊహాగాణాలు ఉపందుకున్నాయి. ఈ డిమాండ్ సోషల్ మీడియాలో గట్టిగా వినిపిస్తోంది. డివిజన్ స్థాయిలో బీజేపీ పార్టీ బలపడటానికి సతీష్ నాయకత్వం కీలకంగా మారి, యువకులు, మహిళల్లో పార్టీకి మద్దతు పెరగడానికి కారణమయ్యారనే వాదన వినిపిస్తుంది. స్థానిక రాజకీయాల్లో అనుభవం అతన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. రాంనగర్ డివిజన్ లో స్థానిక అభివృద్ధికి కొత్త ఊపు తీసుకొచ్చాడని డివిజన్ ప్రజలు భావిస్తున్నారు. ఈ మేరకు రాంనగర్ డివిజన్ ప్రజల్లో అద్భుతమైన స్పందన కలిగిన యువ నాయకుడిగా, రాజకీయంగా బంగారు భవిష్యత్తు కలిగిన లీడర్ గా రాబోవు రోజుల్లో గడ్డం సతీష్ కార్పొరేటర్ గా పోటీ చేస్తాడా లేదా అనేది వేచి చూడాల్సిందే.



# అక్రిడిటేషన్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**- యూజెఎఫ్ డిమాండ్**

**ప్రభుత్వాలను కదిలించే శక్తి**

**జర్నలిస్టులకు ఉంది : పీజీ వెంకటేష్**

**యుజెఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక**

కర్నూలు (ప్రశ్న న్యూస్) కర్నూలు జిల్లా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) వ్యవస్థపాక అధ్యక్షులు నీలం స త్యనారాయణ, గౌరవాధ్యక్షులు పి.యూసుఫ్ ఖాన్,న్యాయ సలహాదారులు గురు ప్రసాద్, అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పి.జి.వెంకటేష్. హాజరయ్యారు. ప్రభుత్వాలు జర్నలిస్టులను తక్కువగా అంచనా వేస్తే, ప్రజా చైతన్యంతో ఆ ప్రభుత్వాలను కదిలించే శక్తి పాత్రికేయ వృత్తికి ఉందని అఖిల భారత బెస్త మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు పీజీ వెంకటేష్ స్పష్టం చేశారు. స్వతంత్ర భారతావనిలో రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛతో ప్రజల తరఫున పరిపాలన యంత్రాంగాన్ని నిరంతరం ప్రశ్నించే హక్కు జర్నలిస్టులకే ఉందని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు.

### అక్రిడిటేషన్ సమస్యను వెంటనే పరిష్కరించాలి : యుజెఎఫ్ డిమాండ్

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి యు.రాజశేఖర్ డిమాండ్ చేశారు. కర్నూలు కల్లూరు బీసీ స్టడీ సర్కిల్లో బుధవారం నిర్వహించిన యుజెఎఫ్ కర్నూలు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ అక్రిడిటేషన్ కమిటీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని కమిటీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 31వ తేదీతో అక్రిడిటేషన్ గడువు ముగియడంతో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అక్రిడిటేషన్ రిన్యూవల్స్ చేయాలా లేక కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాలా అనే అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.




### యుజెఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఈ సమావేశంలో యుజెఎఫ్ కర్నూలు జిల్లా నూతన కార్యవర్గాన్ని సభ్యుల ఏకగ్రీవ అంగీకారంతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 24న నిర్వహించిన వార్షికోత్సవ సభను విజయవంతం చేసిన జర్నలిస్టులు, జిల్లా నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ నెలలో జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం కంటి సమస్యలపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

### నూతన జిల్లా కమిటీ వివరాలు:

అధ్యక్షులు : గిలిగిత్త విజయ్ కుమార్
కార్యదర్శి : యు. రాజశేఖర్
కోశాధికారి : సంధ్యా ప్రసాద్
న్యాయ సలహాదారులు : బద్దల లక్ష్మీనారాయణ, గురుప్రసాద్
ఉపాధ్యక్షులు : పరమేష్, ఎన్.సి. వెంకటేష్, ఆర్. చంద్రశేఖర్, వారణాసి ప్రసాద్, లక్ష్మయ్య
సహాయ కార్యదర్శులు : వరప్రసాద్, చిన్నస్వాములు, లక్ష్మన్న, మునెప్ప, మల్లికార్జున
ఎగ్జిక్యూటివ్ సభ్యులు : మెట్రో మధు, వి. విజయ్ కుమార్, వై.వి. రెడ్డి, శ్యామ్ బాబు

ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు పీ. యూసుఫ్ ఖాన్, న్యాయ సలహాదారులు గురుప్రసాద్, తదితర జిల్లా నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకి గుంటూరు నగర ప్రజలు సహకరించాలి

**- కమిషనర్ మయూర్ అశోక్**



గుంటూరు (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా, పారదర్శకంగా అందించేందుకే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేపట్టిందని, వార్డ్ సచివాలయ సిబ్బంది చేసే సర్వేకి నగర ప్రజలు నిర్దేశిత డాక్యుమెంట్స్ అందించి సహకరించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలను అర్హులకు త్వరితగతిన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం ని అమలు చేయనున్నదని, అందులో భాగంగా నగరంలో కూడా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేస్తుందన్నారు. ఈ సర్వేలో సచివాలయ సిబ్బంది ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తారని, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్ ల జిరాక్స్ కాపీలు, విద్యార్హత పత్రాలు, కుల ధృవీకరణ పత్రం, భర్త మృతి చెంది ఉంటే డెత్ సర్టిఫికెట్ లు అందించి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు

## పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
## అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్ష



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 6న నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా అధికారులతో, సీఎంఓ కార్యాలయం నుంచి హాజరైన భద్రతా విభాగం అధికారులతో కలిసి గురువారం తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిచ్పల్లి మండలం బర్దీపూర్ శివారులో ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలి ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను నిశితంగా పరిశీలన చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు సీఎం కాన్వాయ్ కు ఎలాంటి అడ్డంకులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ సభకు వచ్చే వారి వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన ప్రదేశంలోనే వాహనాలు నిలిపేలా చూడాలన్నారు. సీఎం సభకు విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, సభకు హాజరయ్యే వారికి తాగునీరు వంటి వసతులు కల్పిస్తూ, ప్రథమ చికిత్స సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పోలీసు అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అన్నారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, సీఎంఓ కార్యాలయ భద్రతా అధికారి మాధవరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, ప్రకాష్, మస్తాన్ అలీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## అలియాబాద్ మున్సిపాలిటీలో
# కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ
### బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతల చేరిక




మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ నియోజకవర్గంలోని అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో తమ శ్రమకు తగిన గుర్తింపు లేకపోవడంతో పాటు, అవకాశాలు కనిపించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా 5 వ వార్డు చెందిన చాట్లపల్లి సంపత్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసినా, చివరికి బీఫారం కూడా ఇవ్వకుండా తన ఆశలను కాంగ్రెస్ పార్టీ చిదిమేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ లోపలి కుమ్ములాటలు, అవకాశవాద రాజకీయాలు, నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు అన్యాయం జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమను ఆకర్షించాయని, అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో అలియాబాద్ చౌరస్తా పిస్తా హౌస్ వద్ద ఉన్న బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మలక్పేట్ మాజీ సర్పంచ్ చేదు శ్రీనివాస్ రెడ్డి, 15వ వార్డు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు నేమూరి నాగేష్ గౌడ్, 6వ వార్డు అభ్యర్థి తలారి కృష్ణ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన స్వార్థ రాజకీయాలతో కార్యకర్తలను నిరాశకు గురి చేస్తోందని, అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ నిజాయితీగా పనిచేసే ప్రతి కార్యకర్తకు గౌరవం, గుర్తింపు ఇస్తుందని అన్నారు. చేరిన వారందరికీ పార్టీ తరఫున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆల నరేష్ రెడ్డి, నరసింహా రెడ్డి, నల్ల వెంకటేష్, ఉప్పల నవీన్, ఉప్పల అశోక్, మచ్చ అశోక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్యతో సామాజిక
## మార్పు సాధ్యం: కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్



పుట్టపర్తి (ప్రశ్న న్యూస్) గురువారము రాత్రి పుట్టపర్తి లోని ఇంద్రప్రస్తా(గోకులం ) వీధిలో నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించి, అభ్యాసకులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. ప్రతిరోజూ తరగతులకు హాజరై చదువుతోపాటు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యతను కూడా అవగాహన చేసుకోవాలని, తద్వారా ఎలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. చదువు వల్ల ప్రతి వ్యక్తికి సమాజంలో గౌరవం పెరుగుతుందని, జీవనంలో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. అలాగే తమ కుటుంబాలలోని పిల్లలకు కూడా చదువు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కలెక్టర్ అభ్యాసకులకు నోట్‌బుక్‌లు, పెన్నులు ఇచ్చి మంచి భవిష్యత్తు కోసం ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , సత్యసాయి జిల్లా నోడల్ ఆఫీసర్ ఈ. జనార్దన్ గౌడ్, వయోజన విద్యా సూపర్వైజర్లు, ,స్వచ్ఛ భారత్ ఎంసీఓలు, తదితరులు పాల్గొన్నారు

## పచ్చి చేపలు లేదా ఎండు చేపలు రెండింటిలో
# ఏం తినాలి, ఏది తింటే ఎక్కువ లాభాలుంటాయ్

చేపల్ని సూపర్ ఫుడ్గా పరగణిస్తారు ఆరోగ్య నిపుణులు. చికెన్, మటన్ కంటే చేపలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతారు. చేపలు తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే చేపలు తినాలని నిపుణులు సిఫార్స్ చేస్తున్నారు. అయితే, చాలా మందికి ఓ డౌట్ ఉంటుంది. పచ్చి చేపలు లేదా ఎండు చేపలు ఆరోగ్యానికి ఈ రెండింటిలో ఏది మంచిది ఏది తింటే ఎక్కువగా లాభాలుంటాయి. సండే వచ్చిదంటే చాలు చాలా మంది నాన్వెజ్ తినడానికి ఆసక్తి చూపుతారు. చికెన్, మటన్, చేపలు, రొయ్యల్ని ఓ పట్టు పట్టేస్తుంటారు. ఇక, నాన్వెజ్లో ఆరోగ్యకరమైన ఆహారం విషయానికి వస్తే చేపల్ని ఖచ్చితంగా అందులో చేర్చుతారు నిపుణులు. చేపలు అధిక ప్రోటీన్ ఆహారంగా పరిగణించబడుతుంది. ఇందులో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి శరీరంలో ఉత్పత్తి కావు. అందువల్ల, చేపలు తినాలని డాక్టర్లు సలహా ఇస్తారు. ఇక, చేపల్లో కూడా చాలా రకరకాలు ఉంటాయి. బొచ్చె, కొరమేను, పులస, హిలస, ట్యూనా, సాల్మన్ ఇలా రకరకాలుగా ఉంటాయి. చాలా మంచి చేపలు ఫ్రెష్గా ఉన్నప్పుడే ఇంటి తెచ్చుకుని పులుసు వండుకుని తింటారు. చేపల
పులుసు అంటే చాలా మందికి ఇష్టం. అయితే, ఇంకొందరికి ఎండు చేపలు అంటే చాలా ఇష్టం. అయితే, చాలా మందికి ఓ డౌట్ ఉంటుంది. పచ్చి చేపలు లేదా ఎండు చేపలు దేనిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఏది తింటే ఆరోగ్యానికి మంచిది. ఈ విషయాలపై లైఫ్ కోచ్ డాక్టర్ చిన్నారావ్ క్లారిటీ ఇచ్చారు.

### పచ్చి చేపల్లో ఉండే పోషకాలు

పచ్చి చేపల్లో అధిక నాణ్యత గల ప్రోటీన్, ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి12, విటమిన్ డి, అయోడిన్, జింక్, సెలీనియం వంటి కీలక విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి.
చేపల్లో కండరాల నిర్మాణానికి అవసరమైన అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉంటుంది. గుండెతో పాటు మెదడుకు మేలు చేసే ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి శరీరంలో ఉత్పత్తి అవ్వవు. అందుకే చేపల్ని తినాలని నిపుణులు సిఫార్స్ చేస్తారు.

### ఎండు చేపల్లో ఉండే పోషకాలు

సాధారణంగా పచ్చి చేపల మాదిరిగానే, ఎండిన చేపలు రుచికరమైన, ఆరోగ్యకరమైన పోషకాల్ని కలిగి ఉంటాయి. 100 గ్రాముల ఎండిన చేపలో సుమారు 50 నుంచి 60 గ్రాముల ప్రోటీన్, 1-3 గ్రాముల ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, 500-900



ఎస్త్ర కాల్షియం, 5-10 ఎస్త్ర ఐరన్, సోడియం ఉంటాయి. చాలా పోషకాలు ఉండటం వల్ల, ఎండిన చేప ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. సాధారణ చేపలు మాదిరిగానే.. ఎండు చేపలు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు.

### ఎక్స్పర్ట్ ఏం చెప్పారో చూడండి
### పచ్చి చేపలు తినడం వల్ల ప్రయోజనాలు

శరీర ఆరోగ్యానికి ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చాలా అవసరం. అవి చేపల్లో అధిక మొత్తంలో కనిపిస్తాయి. అందువల్ల చేపలు తినడం వల్ల ఒమేగా -3 లోపాన్ని తగ్గించవచ్చు.
ఆహారంలో చేపలు తినడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అందువల్ల, మీ పిల్లల ఆహారంలో చేపల్ని చేర్చడం వల్ల వారి మేధో సామర్థ్యం పెరుగుతుంది. వారి మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది.
అథ్లెట్స్, శారీరక శ్రమలో పాల్గొనేవారికి చేపలు మంచి ఆప్షన్. చేపలు తినడం వల్ల వీరికి మంచి ప్రోటీన్ లభిస్తుంది. చేపల్లో లభించే ప్రోటీన్ కండరాల్ని బలోపేతం చేయడమే కాకుండా వాటిని చురుకుగా, క్రియాత్మకంగా ఉంచడానికి సాయపడతాయి. సూర్యరశ్మి విటమిన్ డి యొక్క ప్రధాన వనరుగా పరిగణించబడుతుంది. కానీ చేపల్లో విటమిన్ డి కూడా ఉంటుంది. విటమిన్ డి లోపం వల్ల శరీరం కాల్షియంను గ్రహించలేకపోతుంది. దీని వల్ల ఎముకలు బలహీనపడతాయి. అందుకే చేపలు తినడం వల్ల విటమిన్ డి సరైన మోతాదులో లభిస్తుంది.
చేపలు తినడం బలహీనమైన కళ్ళకు మేలు చేస్తుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు కంటి బలహీనతను తగ్గించడంలో సాయపడతాయని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. రోజూ



చేపలు తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

### ఎండు చేపలు తినడం వల్ల లాభాలు

0 ఎండిన చేపలలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. ఇది కండరాలను నిర్మించడంలో సాయపడతాయి. బలహీనమైన కండరాలు ఉన్నవారికి లేదా జిమ్లో విస్తృతంగా వ్యాయామం చేయడానికి ఇష్టపడే వారికి ఎండిన చేపలు ప్రోటీన్ యొక్క మంచి మూలం. ఎండిన చేపల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకం కొలెస్ట్రాల్ స్థాయిల్ని సమతుల్యం చేయడానికి, రక్తపోటును నియంత్రించడానికి సాయపడుతుంది. ఎండిన చేపలను క్రమం తప్పకుండా తినడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. రక్తపోటు సమస్యలు ఉన్నవారు ఎండు చేపల్ని తీసుకోవడం గురించి ఖచ్చితంగా ఆలోచించాలని డైటీషియన్లు సిఫార్సు చేస్తున్నారు. ఎండు చేపల్లో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను బలపరుస్తుంది. ఎండిన చేపల్ని తినడం వల్ల జుట్టు రాలడంతో పాటు తెల్ల జుట్టును నివారించవచ్చు,

### రెండింటిలో ఏది బెస్ట్?

పచ్చి చేపలు, ఎండు చేపలు రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రెండింటిలోనూ సేమ్ ప్రయోజనాలు ఉంటాయి. మీరు ఫ్రెష్నెష్ కోరుకుంటే పచ్చి చేపలు మంచి ఆప్షన్. రుచిలోనూ, పోషకాలు అందించడంలో పచ్చి చేపలు ముందుంటాయి. ఇక, తక్కువ బడ్జెట్లో ఎక్కువ పోషకాలు అందాలంటే ఎండు చేపలు బెస్ట్. అయితే, ఎండు చేపలు రక్తపోటు ఉన్నవారికి మంచిది కాదు. ఎందుకంటే ఎండు చేపల్లో సోడియం స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. అందుకే ఎండు చేపలు వండే ముందు బాగా నీటిలో నానబెట్టాలి. దీంతో సోడియం స్థాయిలు తగ్గుతాయి. ఆ తర్వాత వండుకుని తింటే శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి.

## 6 గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి
# వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు చేసింది శూన్యం

**అత్యంత అవినీతిపరుడైన నిజామాబాద్**
**మాజీ ఎమ్మెల్యే పదేళ్ల కాలంలో**
**అభివృద్ధి చేయక,**
**ఇప్పుడు ఎన్నికల ముందు వచ్చి తోపులా**
**మాట్లాడడం సిగ్గుచేటు**
**ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట తప్పని**
**పార్టీ భారతీయ జనతా పార్టీ**

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఇందూరు అర్బన్ బీజేపీ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఏదైతే హామీ ఇస్తుందో, అది పక్కాగా అమలు చేస్తుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఆయన 9, 10, 11 డివిజన్‌లలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఒక్కటైనా పూర్తిగా అమలు చేయని చేతగాని ప్రభుత్వమని విమర్శించారు. 6 గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. ప్రతి మహిళకు నెలకు ?2,500 ఇస్తామని చెప్పి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. ?2,000 పెన్షన్ దారులకు ?4,000 పెన్షన్, ?4,000 పెన్షన్ దారులకు ?6,000 పెన్షన్ ఇస్తామని చెప్పి చివరకు మొండి చేయి చూపారని విమర్శించారు. చదువుకునే యువతులకు స్కూటీలు ఇస్తామని చెప్పారని, ఇచ్చారా? అని ప్రశ్నించారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారని, ఇచ్చారా? అని ప్రజలను నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో కనీస విద్య అందించకపోవడమే కాకుండా, నాణ్యమైన భోజనం కూడా అందించలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కట్టిస్తామని గొప్పలు చెప్పడం వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. ప్రజలకు, ముఖ్యంగా పేద విద్యార్థులకు కావాల్సింది ముందుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, నాణ్యమైన భోజనమని, అంతర్జాతీయ స్థాయి పాఠశాలలు ఆ తరువాత చూసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. ఇక, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా బుధవారం ఓ సమావేశంలో తోపులా మాట్లాడారని, ఆయన పదేళ్ల పరిపాలనలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని తీవ్రంగా విమర్శించారు. కనీసం నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కూడా అందించలేని మాజీ ఎమ్మెల్యే, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా



ప్రజలను మభ్యపెడుతున్నారని ఘాటుగా మండిపడ్డారు. ఆయన పదేళ్ల పరిపాలనలో అవినీతికి ప్రాధాన్యతనిస్తూ, కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి, నాణ్యతలేని పనులు చేపట్టి కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును తన అనుచరులతో కలిసి పంచుకోలేదా? అని తీవ్రంగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ 9వ డివిజన్ అభ్యర్థి ఇల్లందుల మమత, ప్రభాకర్ ,10వ డివిజన్ అభ్యర్థి పుట్ట వీరేందర్ ,11వ డివిజన్ అభ్యర్థి గట్ల సుజాత, గంగాధర్ , మండల అధ్యక్షులు నాగరాజు , డివిజన్ నాయకులు,కిరణ్ ,,సుందర్ రాథోడ్ ,సాయినాథ్ పవర్ , మారుతీ , శివాజీ , వెంకటేష్ ,చంద్రకాంత్ , డివిజన్ నాయకులు, పవర్ కృష్ణ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అభ్యర్థులను ఆదరించండి...
# అభివృద్ధి చేసి చూపిస్తాం


**29, 53 డివిజన్ లలో ఎమ్మెల్యే కూనంనేని**
**సాంబశివరావు విస్తృత ప్రచారం**
**మాచర్ల శ్రీనివాస్, బండి నరసింహారావు**
**లను గెలిపించాలని పిలుపు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో 29, 53 డివిజన్ ల నుండి పోటీ చేస్తున్న మాచర్ల శ్రీనివాస్, బండి నర్సింహా గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతు కొత్తగూడెం కార్పొరేషన్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా



గొంతుకలను గెలిపించాలని, ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఐ అభ్యర్థులైన గెలిపించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి ఎంత కృషి చేశానో అందరికి తెలుసన్నారు. కొత్తగూడెం, సుజాతనగర్, పాల్వంచ ప్రాంతాల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఆ కార్పొరేషన్ ఎన్నికలు జరగకుండా కొన్ని శక్తులు అనేక



ఆటంకాలు తెచ్చారని వాటన్నిటిని తిప్పి కొట్టి నేడు కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు జరిగేలా చేయడంలో సఫలమయ్యామన్నారు. అదే విధంగా కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి కావాలన్నా, ప్రజా సమస్యల పరిష్కారం కావాలన్నా సీపీఐ అభ్యర్థులు కార్పొరేషన్ లో ఉండాలన్నారు. ప్రజా గొంతుకల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇండ్ల స్థలాలు పంచిన పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. అనేక పోరాటాల ద్వారా పేదల అభివృద్ధికి కృషి చేసిన పార్టీ సీపీఐ మాత్రమే అని తెలిపారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కాలనీలను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

# అరెంద గ్రామపంచాయతీ ట్రాక్టర్ దుర్వినియోగం...

**అవినీతికి కుమ్మక్కైన సర్పంచ్,కార్యదర్శి**

**ప్రజల నుండి వెల్లు వెత్తుతున్న విమర్శలు**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలంలోని అరెంద గ్రామపంచాయతీలో అవినీతి బట్టబయలైంది. అయితే గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ గ్రామంలోని పారిశుద్యం గ్రామపంచాయతీ పనులకు మాత్రమే వినియోగించాల్సింది ఉంది.అయితే గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను బ్రిడ్జి పనులకు కాంట్రాక్టర్ వాడుకుంటున్నాడు. గ్రామపంచాయతీకి తక్కువ మొత్తంలో డబ్బులు చెల్లించి.... బ్రిడ్జి పనులకు కాంట్రాక్టర్ గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను తీసుకున్న వారం రోజులు బ్రిడ్జ్ నిర్మాణ పనులకు వాడుకున్నాడు. ప్రైవేట్ కాంట్రాక్టర్ కు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ఇవ్వడం ఏంటని గ్రామ ప్రజల నుండి వెలువెత్తుతున్నాయి. గ్రామ సర్పంచ్, కార్యదర్శి ఇద్దరు కలిసి అవినీతికి పాల్పడుతున్నారని స్థానిక ప్రజల నుండి పలు విమర్శలు కూడా వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బెస్తపల్లి గంగాదేవి క్యాలెండర్ ఆవిష్కరణ

**గ్రామ సర్పంచ్ అరిపల్లి శ్రీనివాస్ కి సన్మానం**

**హాజరైన అఖిల భారత గంగపుత్ర మహాసభ జాతీయ నేతలు**

**పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ తార్నాక పరిధిలోని అఖిల భారత గంగపుత్ర మహాసభ కార్యాలయంలో గంగాదేవి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంగపుత్ర మీడియా హౌజ్ ఛైర్మన్ తేజవ్యాస్, అఖిల భారత గంగపుత్ర మహాసభ జనరల్ సెక్రటరీ గౌటి రామకృష్ణ , తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మందాడి భీమ్ రెడ్డి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బెస్తపల్లి గ్రామ సర్పంచ్ అరిపల్లి శ్రీనివాస్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన అఖిల భారత గంగపుత్ర మహాసభ సెక్రటరీ గౌటి రామకృష్ణ , గ్రామ సర్పంచ్ అంటే గ్రామానికే ప్రథమ పౌరుడు అని , గ్రామ పాలనకు సర్పంచ్ తొలి సేవకుడు అని అన్నారు. భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# అక్రమ నగదు, మద్యం రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి

**చెక్ పోస్ట్ ల వద్ద విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**వెంకటాపుర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఎస్పీ మహేష్ బి.గితే**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వెంకటాపుర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పట్టణ ఇన్స్పెక్టర్ తో కలసి ఎస్పీ మహేష్ బి.గితే తనిఖీ చేసి వాహన తనిఖీల రిజిష్టర్లు పరిశీలించరు. చెస్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు,మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని తెలియజేశారు.మున్సిపల్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 06 కేసులు నమోదు చేయడం జరిగిందని,తనిఖీల్లో 26,70,000/- రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని,10 కేసులలో 85.695 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా 80 కేసులలో 127 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# లాభం కంటే ప్రజల ఆరోగ్యమే నా లక్ష్యం

**ఆరోగ్యమే లక్ష్యంగా లక్ష్మారెడ్డి సేవా మార్గం**

**స్వచ్ఛమైన కల్లు అందించడమే ఆయన కృషి**

గుమ్మడిదల్ (ప్రశ్న న్యూస్) నేటి కాలంలో తినే వస్తువులు స్వచ్ఛమైనవి దొరకడం గగనంగా మారింది. డబ్బుల కోసం కక్కృతి పడే స్వచ్ఛమైన వాటిని కూడా కలిపి చేస్తున్న కేటుగాళ్లు ఉన్న ఈ కాలంలో ధనార్జనను పక్కనపెట్టి ప్రకృతి సిద్ధంగా ఉన్న స్వచ్ఛమైన కల్లు ఇవ్వాలన్నదే తన లక్ష్యంగా మలుచుకొని 14 సంవత్సరాల కృషితో నేడు ఎంతోమందికి ప్యూర్ కల్లు ను అందిస్తున్న గుమ్మడదాలకు చెందిన లక్ష్మారెడ్డిని స్థానికులు అభినందిస్తున్నారు. చెందిన ఈత, జిలుగు కళ్ళు శరీరానికి ఎంతో మేలు చేస్తుందన్నది ఆయుర్వేదం చెప్పిన సత్యం. అలాంటి స్వచ్ఛమైన కల్లు ను ప్రజలకు అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో గుమ్మడిదల్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి విశేష కృషి చేస్తున్నారు.దాదాపు 14 సంవత్సరాల క్రితం రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో ఈత, జిలుగు చెట్లను నాటి, వాటిని పిల్లల్లా పెంచి పోషించారు. వాటిని మంచిగా సంరక్షించడంతోపాటు కల్లును ఎలా గీయాలో స్వయంగా తానే నేర్చుకున్నారు. నేడు అదే తోట ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన కల్లును అందిస్తున్నారు. రసాయనాలు, కల్తీ లేని సహజ కల్లు ప్రజలకు అందడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. కల్లు సేవించడం వల్ల శరీరంలో ఉన్న మలినాలు తొలగిపోతాయని, ప్రేగులలో ఉన్న చెడు బయటికి పోవడంతో పాటు కిడ్నీలు, మూత్రశయా ఇన్ఫెక్షన్ తగ్గుతుందని, కిడ్నీలో రాళ్లు సైతం తొలగించే అవకాశం ఉందని ఆయుర్వేద వైద్యులు స్వచ్ఛమైన కల్లు ని సేవించాలని సూచిస్తుంటారు.



ప్రస్తుత కాలంలో కల్తీ ఆహారం, అనారోగ్య జీవనశైలి కారణంగా ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్న వేళ, సహజ ఉత్పత్తుల



ప్రాధాన్యతను గుర్తించి లక్ష్మారెడ్డి చేసిన ఈ ప్రయత్నం ప్రశంసనీయం. “లాభం కంటే ప్రజల ఆరోగ్యమే నా లక్ష్యం” అని చెబుతున్న లక్ష్మారెడ్డి సేవాభావం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతంలోనే ఉండి, సంప్రదాయ పద్ధతులతో సాగు చేస్తూ, స్వచ్ఛమైన కల్లును ప్రజలకు అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తున్న లక్ష్మారెడ్డి నిజంగా అభినందనీయుడు. ఇటువంటి సేవా భావనతో ముందుకు వచ్చే వారు మరింత మంది ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

# చిలకనగర్ డివిజన్‌లో జలకష్టాలు

# కృష్ణవేణి స్కూల్ ప్రాంతంలో తాగునీటి లీకేజీలు

**జలమండలి నిర్లక్ష్యం.. కార్పొరేటర్ మౌనం**

చిలుకానగర్(ప్రశ్న న్యూస్) ఉప్పల్ జలమండలి మేనేజర్ నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిలకనగర్ డివిజన్ పరిధిలోని కృష్ణవేణి స్కూల్ ప్రాంతం ప్రజలు తీవ్రమైన తాగునీటి సమస్యతో అల్లాడుతున్నారు. నెలల తరబడి తాగునీటి పైపులైన్ లీకేజీలు కొనసాగుతున్నప్పటికీ, జలమండలి అధికారులు మాత్రం అసలు పట్టించుకోని వైనం పై కాలనీవాసులను ఆగ్రహానికి గురిచేస్తోంది. రోడ్డుపై వృథాగా ప్రవహిస్తున్న తాగునీరు, మరోవైపు ఇళ్లకు సరైన నీరు అందక లో ప్రెషర్ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నా ఉప్పల్ జలమండలి మేనేజర్ నుంచి కనీస స్పందన లేకపోవడం చూస్తుంటే ఎంత బాధ్యతారాహిత్యంగా విధులు నిర్వహిస్తున్నారని విమర్శలకు దారి తీస్తోంది.లీకేజీల వల్ల రహదారులు ధ్వంసమవుతుండగా, దోమల పెరుగుదలతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలమండలి అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేసిన “రేపు--మాపు” అంటూ కాలయాపన తప్ప ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు.ఇక ప్రజల తరఫున నిలబడి ప్రశ్నించాల్సిన స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత, ఎమ్మెల్యే ఈ సమస్యపై పూర్తిగా మౌనం వహిస్తున్నారని కాలనీవాసులు మండిపడుతున్నారు. ప్రజల సమస్యల పై రోడ్డెక్కితేనేగాని పాలకులకు కనిపించవా.? ఎన్నికల సమయంలో గుర్తొచ్చే ప్రజలు, ఇప్పుడు సమస్య వచ్చింది ఎందుకు మరిచిపోయారంటూ ప్రశ్నిస్తున్నారు.జలమండలి అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల వైఫల్యం కలిసి చిలకనగర్ డివిజన్ను జలసంక్షోభంలోకి నెట్టిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే లీకేజీలను సరిచేసి ప్రజల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్న జలమండలి మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని లేకపోతే నిరసనకు దిగుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న



ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎప్పుడు మేలుకుంటుందో.? చిలకనగర్ ప్రజల సమస్యలపై కార్పొరేటర్ బనాల గీత, ఎమ్మెల్యే సమాధానం రావాల్సిందే అని సంగీ స్వామి యాదవ్, మల్లికార్జున్, బస్తీ వాసులు కోరుతున్నారు.

# గాంధీ నగర్ లో అగ్ని ప్రమాదం

**భారీగా ఎగిసిపడ్డ మంటలు**

**అనుమతులు లేకుండా లేడీస్ హాస్టల్ నిర్వహణ**

**యువతిని రక్షించిన స్థానిక యువకుడు**

**హాస్టల్ భవనంలో ఎలాంటి ఫైర్ సేఫ్టీ సౌకర్యము లేదు**

**గాంధీనగర్ లో విచ్చలవిడిగా హాస్టల్స్ ఏర్పాటు**

**హాస్టల్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతోందని స్థానికుల భయాందోళన**







ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ గాంధీనగర్ ప్రాంతంలో స్థానికంగా ఉన్నా ఓ భవనంలో షాక్ సర్క్యూట్ వల్ల అకస్మాత్తంగా మంటలు చెలరేగడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ భవనంలో మహిళ హాస్టల్ భవనం నిర్వహిస్తున్నారని ఒక్కసారిగా మంటలు రావడంతో స్థానికులు భయానికి గురయ్యారు. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. సంఘటన స్థలానికి జిహెచ్ఎంసి అధికారులు, ఫైర్ సిబ్బంది, హైడ్రా అధికారులు, పోలీసు సిబ్బంది చేరుకున్నారు. ఈ సందర్భంగా చిక్కడపల్లి ఏసిపి నరసయ్య మాట్లాడుతూ ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని కొంత ఆస్తి నష్టం జరిగినట్లు, మంటలలో చిక్కుకున్న ఒక యువతిని సాహసోపేతంగా స్థానిక యువకుడు కాపాడినందుకు యువకుడిని అభినందించి, అతని సాహసాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందని ఏసీపీ నరసయ్య తెలిపారు. గాంధీనగర్ లో అక్రమ నిర్మాణాలు ఉన్నాయని వాటిలో ఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్స్ నిర్వహించడం జరుగుతుందని దానితోపాటు ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా ఉన్నాయని గాంధీనగర్లో చాలాసార్లు అగ్ని ప్రమాదాలు జరిగాయని, అగ్ని ప్రమాదాలు మళ్ళీ జరగకుండ చూసుకోవాలని ప్రతి హాస్టల్లో యజమానులు ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలని స్థానికులు పేర్కొన్నారు. ఆ భవనంలో సుధామ పేరుతో లేడీస్ హాస్టల్ నిర్వహిస్తున్నారని దానిలో ఎలాంటి ఫైర్ సేఫ్టీ ఇంకా ఎలాంటి అనుమతులు లేకుండా జనావాసాల మధ్య నిర్వహిస్తున్నారని దీనిపై భవన యజమానిపై హాస్టల్ యజమానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఫైర్ ఎన్ఓసీ, పోలీస్ అనుమతి ఉంటేనే హాస్టల్ నిర్వహించాలి**

గాంధీనగర్ పరిధిలో విచ్చలవిడిగా హాస్టల్లో ఉన్నాయని నియమ నిబంధనలు పాటించకుండా ఎలాంటి రక్షణ లేకుండా హాస్టల్లో నిర్వహించడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో అన్న ఆందోళనలో స్థానికులు నివసిస్తున్నారు. రెసిడెన్షియల్ భవనాలలో కమర్షియల్ గా హాస్టల్స్ నిర్వహిస్తున్నారని దీని వెనుక జిహెచ్ఎంసి అధికారుల హస్తం ఉందన్నారు. అందుకోసమే ప్రతి హాస్టల్ భవనంలో ఫైర్ సేఫ్టీ ఉండాలని ఫైర్ సేఫ్టీ ఉన్న భవనాలకు పోలీసులు అనుమతి కూడా ఉండాలని స్థానికులు కోరుతున్నారు లేనిపక్షంలో విచ్చలవిడిగా ఎవరు పడితే వాళ్ళు ఒక భవనం అద్దెకు తీసుకొని డబ్బు కోసమే హాస్టల్స్ నిర్వహిస్తున్నారని కానీ అందులో ఉండే వాళ్ళకు ఎలాంటి రక్షణ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# ముంపు గ్రామాల ఊసేలేని సీఎం పర్యటనపై అసంతృప్తి

**- రూ.5.04 లక్షల హామీ ఏమైంది?**

**సీఎం పై అనుముల భాస్కర్ ఫైర్**

**- హామీలకు హామీ లేకుండా పోయిందా?**

**సీఎం పై విమర్శలు**

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,నీలోజిపల్లి గ్రామ సర్పంచ్**

**- అనుముల భాస్కర్**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ గురువారం జరిగిన సీఎం రేవంత్ రెడ్డి గుమ్లాపూర్ పర్యటనపై భాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గం గుమ్లాపూర్ పర్యటనకు వస్తున్నారని తెలిసి, మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలు తమకు రూ.5,04,000 ఆర్థిక సహాయం ప్రకటిస్తారని ఆశపడ్డారని, కానీ సీఎం ఆ విషయంపై నోరు మెదపకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని అనుముల భాస్కర్ ధ్వజమెత్తారు.గతంలో అధికారంలో లేనప్పుడు “నేను సీఎం అయిన వెంటనే రూ.5,04,000 ఇస్తా” అని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ మాట మరిచిపోవడం స్పష్టమైన మోసమేనని మండిపడ్డారు. ముంపు గ్రామాల ప్రజల బాధలు, సమస్యలు సీఎం దృష్టిలో కనిపించడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా, బాధిత కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల విశ్వాసానికి ద్రోహమని అన్నారు.చొప్పదండి ప్రాంత పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా, తప్పుడు సమాచారంతో సీఎం స్థాయిలో వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, అమలు చేయకుండా తప్పించుకోవడం



కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని ఎద్దేవా చేశారు.“ఇలాంటి హామీల కోసమేనా ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించింది?” అంటూ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నామని అన్నారు.

# అండర్‌వరల్డ్ 'లీడర్'



శరవణన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'లీడర్'. ఆర్.ఎస్.దురై సెంథిల్ కుమార్ దర్శకుడు. పాయల్ రాజ్‌పుత్ కథానాయిక. ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం గ్లింప్స్‌ను విడుదల చేశారు. అనుకోని పరిస్థితుల్లో అండర్ వరల్డ్ మాఫియా మధ్య చిక్కుకున్న ఓ సాధారణ వ్యక్తి కథ ఇదని, దాని నుంచి అతను ఎలా బయటపడ్డాడన్నదే కథాంశమని, యాక్షన్ థ్రిల్లర్‌గా మెప్పిస్తుందని మేకర్స్ తెలిపారు. శ్యామ్, ఆండ్రియా, సంతోష్ ప్రతాప్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఎస్.వెంకటేష్, సంగీతం: జిబ్రాన్ వైభోద, కథ, దర్శకత్వం: ఆర్.ఎస్.దురై సెంథిల్ కుమార్.

# సీనియర్ నటి వాసవి కన్నుమూత



**- క్యాన్సర్‌తో పోరాడుతూ విజయనగరంలో తుదిశ్వాస**

తెలుగు చిత్ర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. సీనియర్ నటి వాసవి అలియాస్ పద్మ అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె బుధవారం తన స్వస్థలమైన విజయనగరంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను నటి కరాటే కళ్యాణి సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. ఆమె మరణవార్తతో సినీ వర్గాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కరాటే కళ్యాణి తన ఫేస్‌బుక్ పోస్టులో పద్మతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "నిన్ను కాపాడాలని ఎంతో ప్రయత్నించాను. కానీ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయావు. నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి" అంటూ ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు అనంతరం పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వాసవికి సోషల్ మీడియా ద్వారా సంతాపం తెలుపుతున్నారు. 1978లో విజయనగరంలో జన్మించిన వాసవి, జయ వాహిని పేరుతో టెలివిజన్ మరియు సినీ రంగాల్లో మంచి గుర్తింపు సంపాదించారు. చిన్న చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె అనేక తెలుగు, తమిళ చిత్రాల్లో నటించారు. సినిమాలతో పాటు సీరియల్స్ ద్వారా ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో ఆమె నటన ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. 2019లో విడుదలైన 'రఘుపతి వెంకయ్య నాయుడు' చిత్రంలో వీకే నరేష్ సరసన నటించిన ఆమె, చివరిసారిగా 'బహిర్భూమి' సినిమాలో కనిపించారు.గత కొన్ని సంవత్సరాలుగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న వాసవి ఆరోగ్య కారణాల వల్ల నటనకు దూరమయ్యారు. ఆమె పరిస్థితి విషమించడంతో వైద్యులు ఇంటికి తీసుకెళ్లాలని సూచించగా, కుటుంబ సభ్యులు విజయనగరానికి తరలించారు. అక్కడే ఆమె చివరి శ్వాస విడిచారు. తెరపై అనేక పాత్రలతో అలరించిన ఈ నటి ఇక లేరనే వార్త అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఆమె మృతికి పలువురు నివాళులు అర్పిస్తున్నారు.

## అలియాభట్ ఫ్యామిలీ డ్రామా

# 'హౌస్‌వైఫ్'



కథాంశాల్లో వైవిధ్యం, పాత్రలపరంగా ప్రయోగాలతో బాలీవుడ్‌లో విలక్షణ కథానాయికగా పేరు తెచ్చుకుంది అలియాభట్. ప్రస్తుతం ఆమె లైనప్‌లో భారీ సినిమాలున్నాయి. జిగ్రా, అల్ఫా వంటి యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో పాటు ప్రస్తుతం ఈ సొగసరి ప్రేమకథా చిత్రం 'లవ్ అండ్ వార్'లో నటిస్తున్నది. తాజాగా అలియాభట్ ఓ ఫ్యామిలీ డ్రామాకు అంగీకరించింది. 'హౌస్‌వైఫ్' పేరుతో తెరకెక్కనున్న ఈ చిత్రానికి అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహిస్తారు. అలియాభట్ భర్త పాత్రలో రాజ్‌కుమార్ రావు నటించనున్నారని సమాచారం. నేటి సమాజంలో వైవాహిక బంధం తాలూకు సంక్లిష్టతలు, సంఘర్షణలను వాస్తవిక కోణంలో ఆవిష్కరిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. భావోద్వేగాలు కలబోసిన కుటుంబ కథగా ఆకట్టుకుంటుందని, అలియాభట్ పాత్ర భిన్న పార్శ్వాల్లో సాగుతుందని చెబుతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో ఈ సినిమా సెట్స్‌మీదకు వెళ్లనుంది.

## ఆన్‌లైన్ దాడులపై హీరోయిన్

# ఈషా రెబ్బ ఫిర్యాదు



**బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

సోషల్ మీడియా క్రేజ్ పెరుగుతున్న నేపథ్యంలో సెలబ్రిటీలపై ఆన్‌లైన్ వేధింపులు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా నటీమణులు లక్ష్యంగా అసభ్యకర కామెంట్లు, ట్రోలింగ్‌లు మితిమీరుతున్న నేపథ్యంలో తాజాగా తెలుగు నటి ఈషా రెబ్బ పోలీసులను ఆశ్రయించడం చర్చనీయాంశమైంది. తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ ఆమె హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సమాచారం ప్రకారం, ఈషా రెబ్బ ఇటీవల తన తాజా చిత్రం ఓం శాంతి శాంతి శాంతి ప్రమోషన్లలో పాల్గొంటూ బిజీగా ఉన్న సమయంలో ఓ సోషల్ మీడియా మీమ్ పేజీలో ఒక వ్యక్తి ఆమెను లక్ష్యంగా చేసుకుని తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్య పోస్ట్ చేశాడు. ఆ వ్యాఖ్యలు లైంగిక వేధింపులకు దారితీసేలా ఉండటంతో పాటు పరువు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఆ వ్యక్తి ఉపయోగించిన భాష తనను తీవ్ర మానసిక వేదనకు గురిచేసిందని, ఒక మహిళగా తన గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని ఈషా పోలీసులకు తెలిపింది. బహిరంగ వేదికలో అవమానించే ఉద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ విషయంపై ఈషా రెబ్బ తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇదిలా ఉండగా, ఈషా రెబ్బ నటించిన ఓం శాంతి శాంతి శాంతి సినిమా ఇటీవల విడుదల కాగా, మూవీకి మోస్తరు రెస్పాన్స్ వచ్చింది. మలయాళంలో విజయం సాధించిన జయ జయ జయ జయ హే చిత్రానికి ఇది అధికారిక రీమేక్. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలోతెరకెక్కినఈ చిత్రంలో ఈషా సరసన తరుణ్ భాస్కర్ హీరోగా నటించారు.దసినిమా ప్రమోషన్ల సమయంలోనే ఈ వివాదం చోటుచేసుకోవడం గమనార్హం. ఇటీవల ఈషా రెబ్బ, తరుణ్ భాస్కర్ పెళ్లి వార్తలు కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. అయితే ఈ వార్తలను ఇద్దరూ అధికారికంగా ధృవీకరించలేదు. సరైన సమయం వచ్చినప్పుడు చెబుతానని తరుణ్ భాస్కర్ చెప్పగా, అలాంటిదేమీ లేదని ఈషా స్పష్టం చేయడం విశేషం.



## మెగా 158 అప్‌డేట్: చిరంజీవి సినిమాలో

# 'ధురంధర్' హీరోయిన్

మన శంకర వర ప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.


## కూతురు జననం గుర్తుచేసుకుని

# భావోద్వేగానికి లోనైన నిక్ జోనాస్

**- మూడు నెలలు ఆసుపత్రిలోనే..**



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా భర్త, ప్రముఖ గాయకుడు నిక్ జోనాస్ ఇటీవల తన కూతురు మాల్తీ మేరీ పుట్టిన రోజులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. జే శెట్టి పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న నిక్, మాల్తీ జననం సమయంలో ఎదుర్కొన్న కష్టసుఖాలను పంచుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. 2022లో సరోగసీ ద్వారా ప్రియాంక--నిక్ దంపతులకు మాల్తీ మేరీ జన్మించిన విషయం తెలిసిందే. అయితే పుట్టినప్పుడు మాల్తీ చాలా తక్కువ బరువుతో జన్మించిందని, ఆ కారణంగా మూడున్నర నెలల పాటు ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య చికిత్స అందించాల్సి వచ్చిందని నిక్ వెల్లడించాడు. పుట్టిన సమయంలో ఆమె బరువు కేవలం 1 పౌండ్ 11 ఔన్సులు, అంటే సుమారు 765 గ్రాములే ఉండటంతో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని తెలిపాడు.అనుకున్నదానికన్నా ముందుగానే డెలివరీ జరిగిందని, పుట్టిన వెంటనే శరీరం పర్పుల్ రంగులోకి మారడం తమను భయపెట్టిందని గుర్తుచేసుకున్నాడు. ఆసుపత్రిలో గడిపిన ఆ రోజులు జీవితాంతం మర్చిపోలేనివని చెప్పిన నిక్, తాను, ప్రియాంక ప్రతిరోజూ 12 గంటల షిఫ్టుల వారీగా ఆసుపత్రిలోనే ఉండేవాళ్లమని తెలిపాడు. కోవిడ్ సమయంలో మూడున్నర నెలల పాటు హాస్పిటల్ వాతావరణంలోనే గడపాల్సి వచ్చిందని, ఇప్పటికీ ఆ ఆసుపత్రి వాసన తనకు గుర్తొస్తుందని అన్నాడు. తమలాగే మరికొన్ని కుటుంబాలు కూడా అదే పరిస్థితిని ఎదుర్కొంటూ కనిపించడం ఒకవైపు భయానకంగా అనిపించిందని, మరోవైపు ఓదార్పు కలిగించిందని చెప్పాడు. ఆ కాలంలో మాల్తీ ప్రాణాల కోసం ప్రతి రోజూ పోరాడిందని, క్రమంగా బరువు పెరిగిందని, ఆరు సార్లు రక్త మార్పిడి చేసిన తర్వాత ఆమె ఆరోగ్యం మెరుగైందని తెలిపాడు.చివరికి మూడున్నర నెలల తర్వాత ఆమెను ఇంటికి తీసుకురాగలిగిన క్షణం తమ జీవితంలో అత్యంత ఆనందకరమైన రోజుగా నిలిచిందని భావోద్వేగంగా వివరించాడు. ప్రస్తుతం మాల్తీ ఎదుగుదలను చూస్తుంటే ఆశ్చర్యంగా అనిపిస్తోందని, ఆమెలో ఒక ప్రత్యేకమైన మ్యాజిక్ ఉందని నిక్ చెప్పాడు. నిక్ జోనాస్, ప్రియాంక చోప్రా 2018లో రాజస్థాన్‌లో హిందూ, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం ఘనంగా వివాహం చేసుకున్నారు. 2022 జనవరిలో మాల్తీ మేరీ జన్మించింది. ఇక కెరీర్ విషయానికి వస్తే నిక్ త్వరలో 'పవర్ బల్లాడ్' చిత్రంలో నటించనుండగా, ప్రియాంక చోప్రా కూడా పలు అంతర్జాతీయ ప్రాజెక్టులతో బిజీగా ఉంది.

## గల్ఫ్ ఉద్యోగం మాయలో మోసం...

# సౌదీలో జైలు పాలైన యువకుడు

**- బాధితుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు - దర్యాప్తు**

**- బోయినిపల్లి ఎస్సై: రమాకాంత్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామానికి చెందిన కముటం వెంకటేష్ గల్ఫ్ ఉద్యోగం పేరుతో మోసపోయి సౌదీ అరేబియాలో జైలుకు వెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి తల్లి కముటం కాంతవ్వ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు అయింది.ఈ మేరకు ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం,తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన తునికి శేఖర్ తాను గల్ఫ్ ఏజెంట్‌నని నమ్మబలికి రూ.3 లక్షలు తీసుకుని వెంకటేష్‌ను సౌదీకి పంపించినట్లు తెలిసింది. అయితే అక్కడ సరైన ఉద్యోగం కల్పించకుండా అక్రమ మద్యం విక్రయాలు జరిగే ప్రదేశంలో వదిలేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి పోలీసులు దాడులు చేసి కేసు నమోదు చేయడంతో వెంకటేష్ జైలుకు వెళ్లినట్లు సమాచారం.ఈ విషయమై ప్రశ్నించగా తునికి శేఖర్ కులం పేరుతో దూషించినట్లు కాంతవ్వ ఫిర్యాదులో పేర్కొంది. మరోవైపు తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన మేకల మల్లేశం, గంటల మల్లారెడ్డి, ఊకంటి రమణారెడ్డి, పంగ రవి, తునికి శారదలు మధ్యవర్తులమని చెప్పి సమస్య పరిష్కరిస్తామని నమ్మబలికి ఆలస్యం చేశారని ఆరోపించింది.ఫిర్యాదు ఆధారంగా సంబంధిత వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బోయినిపల్లి ఎస్సై రమాకాంత్ తెలిపారు.

## పరిశుభ్ర గ్రామ లక్ష్యం దిశగా

# దోమల నివారణకు చర్యలు

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆదేశాల మేరకు గురువారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. గ్రామంలోని అన్ని వీధుల్లో డ్రైనేజీల పరిసరాల్లో దోమల మందును పారిశుద్ధ్య సిబ్బంది పిచికారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ, "గ్రామంలో పరిశుభ్ర వాతావరణం ఉండాలంటే దోమల నియంత్రణ చాలా అవసరం. ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఎక్కడైనా మురుగు నీరు నిల్వ ఉంటే వెంటనే గ్రామ పంచాయతీకి తెలియజేయాలి. ప్రజల ఆరోగ్యం మా ప్రాధాన్యత" అని పేర్కొన్నారు.

## మహిళా న్యాయవాది హత్యకు

# నిరసనగా విధులు బహిష్కరణ



వేములవాడ (ప్రశ్న న్యూస్) చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది స్వప్న హత్యకు నిరసనగా వేములవాడ న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించి కోర్టు ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. స్వప్నను ఆమె సోదరుడే హత్య చేయడం దారుణమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఖండించారు. నిందితులకు కఠిన శిక్షలు విధించాలని, వారి తరపున వకాలత్ చేపట్టవద్దని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, జక్కుల పద్మతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

## ప్రక్రియను సమీక్షించిన కలెక్టర్, అబ్జర్వర్




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జనరల్ అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డిల సమక్షంలో గురువారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ సాయన్న, డీఈఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**సిరిసిల్లలోని పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్ల పరిశీలన**

**పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై దిశానిర్దేశం**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) ఈ నెల 11 వ తేదీన మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పలు కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. దివ్యాంగులకు ర్యాంప్, పోలింగ్ అధికారులు, సిబ్బందికి తాగునీరు, టాయిలెట్స్ అన్ని వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

### టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి

పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు టైమ్ టేబుల్ ప్రకారం చదవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కుసుమ రామయ్య హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు కొనసాగుతుండగా, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎందరు విద్యార్థులు చదువుతున్నారు. ఈ రోజు తరగతికి ఎందరు హాజరయ్యారో ఆరా తీశారు. విద్యార్థులు అందరూ తరగతికి వచ్చేలా ఉపాధ్యాయులు చూసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని అన్నారు. జీవశాస్త్రం టీచర్ బోధిస్తుండగా. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ వారం ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత పదేండ్ల ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు. రాసిన సమాధానాలు ఒకసారి చెక్ చేసి ఎక్కడయినా లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని, ప్రతి రోజూ స్టడీ హవర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటల పాటు చేయాలని సూచించారు. మార్చి 10వ తేదీ వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రాక్టీసు టెస్ట్ లు, రివిజన్ పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థు లందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# 10వ వార్డులో మార్పుకోసం ప్రజా ప్రస్థానం

## మొట్టల అనూష-మహేష్ కు పెరుగుతున్న మద్దతు

**- వార్డు మౌళిక అభివృద్ధే లక్ష్యం**

**- అభ్యర్థి అనూష - మహేష్**

**- ప్రజల స్పందనతో ఉత్సాహంగా కొనసాగుతున్న 10 వ వార్డు ప్రచారం**

**- మొట్టల అనూష - మహేష్ గెలుపు తథ్యం అని ఆశాభావం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు**





వేముల8 (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపాలిటీ 10వ వార్డులో ఎన్నికల ప్రచారం వేగం పెరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మట్నట్టల అనూష – మహేష్ గడప గడపకూ క్షేత్రస్థాయిలో పర్యటించి ఓటర్లను స్వయంగా కలుస్తున్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వార్డు సమస్యలను తెలుసుకోవడంపై వారు ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. ప్రచారం సందర్భంగా పలువురు స్థానికులు డ్రైనేజీ సమస్యలు, పారిశుధ్యం లోపాలు, స్ట్రీట్ లైట్ల కొరత గురించి ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని అనూష మహేష్ హామీ ఇచ్చారు. వార్డులో రోడ్ల పరిస్థితి, తాగునీటి సరఫరా, అర్హులైన వారికి పెన్షన్ల మంజూరు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి అంశాలపై కూడా ప్రజలు తమ అభిప్రాయాలు వెల్లడిస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి దిశగా పనిచేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు.ఒక్కసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ప్రచారంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మద్దతు తెలిపారు.అలాగే వార్డు ప్రజలు సైతం కారు గుర్తుకే ఓటేస్తామని, మొట్టల అనూష – మహేష్ గెలుపు తథ్యం అని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల నేపథ్యంలో 10వ వార్డులో రాజకీయ చర్చలు మరింత ఊపందుకుంటున్నాయి.

## వరంగల్--కరీంనగర్‌ను జంట నగరాలుగా

# మార్చే దిశగా భారీ ప్రణాళికలు

**- చొప్పదండిలో రూ. కోట్ల అభివృద్ధికి శ్రీకారం**

**- రైతు నుండి మహిళ వరకూ సంక్షేమం పై దృష్టి**

**- పుష్కరాల నాటికి దేవాలయాల రూపురేఖలు మారుస్తాం**

**- తెలంగాణను అగ్ర రాష్ట్రంగా నిలబెడుతాం**

**- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి : రేవంత్ రెడ్డి**





చొప్పదండి / బోయినిపల్లి వరంగల్, కరీంనగర్ పట్టణాల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రెండు నగరాలకు ఔటర్ రింగ్ రోడ్లను పూర్తి చేసి పరస్పరం అనుసంధానం చేయడంతో పాటు, మధ్యలో భారీ డంప్ యార్డ్ ఏర్పాటు చేసి అక్కడే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించనున్నట్లు ప్రకటించారు.కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్‌లో గురువారం జరిగిన "ప్రజాపాలన--ప్రగతి బాట" కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.45.15 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, రూ.5 కోట్లతో గంగాధర మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి శంకుస్థాపన చేశారు.తరువాత జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ వరంగల్ విమానాశ్రయాన్ని కరీంనగర్ ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేసి రెండు నగరాలను జంట మున్సిపల్ కార్పొరేషన్లుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.పుష్కరాల దృష్ట్యా భారీ ప్రణాళికలు2027 గోదావరి పుష్కరాల నాటికి బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. అవసరమైతే వేల కోట్లు ఖర్చు చేసేందుకైనా వెనుకాడబోమన్నారు. ఈ ప్రాంతాల్లో ఎకోటూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.సంక్షేమమే లక్ష్యంరైతులకు రుణమాఫీ, గిట్టుబాటు ధరలు, బోనస్‌లు, రైతు బీమా వంటి పథకాలతో వ్యవసాయ రంగానికి రూ.1.15 లక్షల కోట్లను ఖర్చు చేశామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, విద్యార్థుల కోసం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారత కోసం ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రూ.27 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించామని వివరించారు. మహిళా సంఘాలకు బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ కేంద్రాల కేటాయింపులు కూడా చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం చేసిన అభివృద్ధిని శాసనసభలో వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని, తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.సభలో పలు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సమాఖ్యకు రూ.110.10 కోట్ల చెక్కును సీఎం అందజేశారు.

# ఉద్యోగుల సమస్యలపై తాత్సారమేల



హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్) ఉద్యోగుల సమస్యల పరిష్కారించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐటియూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్. పి. పావని, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్. ఏం. నరసింహ ధ్వజమెత్తారు. హిమాయత్ నగర్ లోని కామ్రేడ్. సత్యనారాయణ రెడ్డి భవన్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ బ్రాంచ్ 2026 సంవత్సర టేబుల్ క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం కరతాళనృత్యం చేస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్. యం.ఎస్. మూర్తి మాట్లాడుతు ఉద్యోగాల సమస్యల పరిష్కారించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణి సరికాదని, (5) పెండింగ్ డిఏ లు, ఉసేలేని పిఆర్సీ, జీపిఎఫ్, సరెండర్, తదితర బిల్లుల పెండింగ్ తో ఉద్యోగులు అయోమయానికి గురవుతున్నారని విమర్శించారు. అలాగే ఆర్థికేతర సమస్యలను సైతం పరిష్కరించడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుండడం బాధాకరమన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అలుపెరగని పోరాటాలు, ఉద్యమాలతో ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని, ఉద్యోగులకు ఎర్రజెండా నీడనే శ్రీరామరక్షగా నిలుస్తుందని తెలిపారు. తమ హక్కుల సాధనకు ఉద్యోగులంతా కలిసి కట్టుగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్. రాజు, రాష్ట్ర కోశాధికారి సుశీల, వి.పి. ప్రేమలత, సహాయ కార్యదర్శి రేణుకా, లక్ష్మీపతి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుగూడ సర్కిల్ లో అక్రమ నిర్మాణాల జోరు

- లంచాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు.?
- జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు
- రహదారులపై అక్రమ నిర్మాణాలు, షెడ్లు
- తార్నాక, మెట్టుగూడ సర్కిల్ లు అవినీతికి అడ్డాలుగా మారాయి
- అధికారులకు లంచాలు ఇవ్వని భవనాలపైనే చర్యలు
- లంచాలు తీసుకున్న వాటికి పత్రికలో కథనాలు వచ్చిన స్పందన కరువు
- బీఆర్ఎస్ నాయకురాలు కృష్ణవేణి ఆగ్రహం








తార్నాక (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మెట్టుగూడ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన మెట్టుగూడ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్లుమూసుకుని కూర్చున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు కృష్ణవేణి(స్టాలిన్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ సిబ్బంది, అధికారులు లంచాలు తీసుకొని జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండికొడుతూ రహదారులపైనే అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు నిర్మిస్తున్నా కూల్చివేతలు చేయకపోవడం వెనుక లక్షలలో తీసుకుంటున్న లంచాల దందానే కారణమని ఆమె ఆరోపించారు. ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్లు సైతం అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా లంచాలలో వాటాలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు. మెట్టుగూడ, తార్నాక సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నా, నిబంధనలకు విరుద్ధంగా రహదారులను ఆక్రమించి షెడ్లు ఏర్పాటు చేస్తున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులకే పరిమితమవుతూ మౌనం పాటిస్తున్నారని కృష్ణవేణి మండిపడ్డారు. ప్రభుత్వ నియమ నిబంధనలు అమలుపరచకుండా లంచాలు తీసుకొని అక్రమాలకు అండగా నిలుస్తున్న అధికారుల వల్ల ప్రజలకు ఇబ్బందులు, ప్రభుత్వానికి నష్టం జరుగుతోంది” అని ఆమె స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల కారణంగా రహదారులపై ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని, అత్యవసర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ తార్నాక, మెట్టుగూడ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనక లంచాలే కారణమని అధికారులు లక్షలలో లంచాలు తీసుకొని స్థానికులకు రిపోర్టర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, కోర్టు స్టేలు లేని భవనాలకు కూడా లంచాలు తీసుకుని కోర్టు స్టేలు ఉన్నాయని చెబుతున్నారని మండిపడ్డారు. జిహెచ్ఎంసి అనుమతి పత్రం కోర్టు స్టే కాపీలను నిర్మాణాల వద్ద అంటించాలన్న విషయం అధికారులకు తెలియదా మరి తెలిసికూడా ఎందుకు అంటించడం లేదని అంటే లంచాలు తీసుకొని అధికారులు అక్రమ నిర్మాణదారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తార్నాక మెట్టుగూడ టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని సిబ్బందిని పంపించి ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకొని లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని పత్రికల్లో వచ్చిన కథనాలను కాకుండా వాళ్లకు లంచాలు ఇవ్వని భవనాలను గుట్టు చప్పుడు కాకుండా సీజ్ చేసి రావడం చూస్తుంటే అధికారుల అవినీతి ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. డిప్యూటీ కమిషనర్లకు జోనల్ కమిషనర్లకు వీలు తీసుకునే లంచాలలో వాటాలు వెళుతున్నాయి కాబట్టే వాళ్లు కూడా చర్యలు తీసుకోవడంలేదని డమ్మీగా మారిందా అని మండిపడ్డారు. అధికారులు ఇలా అవినీతికి పాల్పడుతూ లంచాలు తీసుకొని ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేయకుంటే మరి రూల్స్ ఎందుకని ప్రశ్నించారు. విజిలెన్స్ అధికారులు కూడా లంచాలు తీసుకొని ఇలాంటి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే లంచాల ప్రభుత్వం అన్నట్లుగా మారింది పరిస్థితి అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు తక్షణమే స్పందించి, లంచాలు తీసుకున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణవేణి డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే కూల్చివేతలు చేపట్టి, ప్రజలకు న్యాయం చేయాలని ఆమె హెచ్చరించారు. ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ ల అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులు దాడులు చేయాలని వీళ్లు లంచాలు తీసుకోవడం తప్ప అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకునే దిక్కు లేదన్నారు. అక్రమ నిర్మాణాలపై తార్నాక, మెట్టుగూడ సర్కిల్ అధికారులు చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు.

### విజిలెన్స్ విచారణ చేయించండి..

తార్నాక, మెట్టుగూడ సర్కిల్ పరిధిలో భారీగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల వద్ద ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్లు భారీగా లంచాలు తీసుకొని ప్రోత్సహిస్తున్నారని జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్నారని విజిలెన్స్ అధికారులు వెంటనే స్పందించాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన అసలు స్పందించడం లేదని పత్రికల్లో కథనాలు వచ్చిన డిప్యూటీ కమిషనర్ జోనల్ కమిషనర్లు ఎందుకు స్పందిస్తలేరని వాళ్లు డ్యూటీ చేస్తేలేరా అని ప్రశ్నించారు. ఇలా ఉన్నత అధికారులు మౌనంగా ఉండడం వెనక వాళ్లకు వాటలు అందుతున్నాయా.? తెలపాలని ఆమె డిమాండ్ చేశారు.

# మేడారం జాతరలో బాలికపై అత్యాచారం వట్టిదే

## - తేల్చిన జాతీయ మహిళా కమిషన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇటీవల ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ జరిగిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదని జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) ప్రాథమిక విచారణలో తేలింది. మీడియా, సోషల్ మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఏర్పాటు చేసిన విచారణ కమిటీ, గురువారం తెలంగాణలోని ములుగు జిల్లాలో పర్యటించింది. ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలు డెలినా ఖోంగ్‌దుప్ నేతృత్వంలోని ఈ బృందం, ములుగు కలెక్టరేట్‌లో కలెక్టర్ టి.ఎస్. దివాకర, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌లతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకుంది. అనంతరం, అత్యాచారం జరిగినట్లుగా ప్రచారమైన మేడారం జాతర పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రాథమిక విచారణలో భాగంగా, జాతరలో అలాంటి దురదృష్టకర సంఘటన ఏదీ జరగలేదని నిర్ధారణకు వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. జాతర సమయంలో 13 ఏళ్ల బాలికపై ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఐదుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారంటూ వార్తలు రావడంతో జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. దీనిపై విచారణ జరిపేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. పోలీసుల నుంచి పూర్తిస్థాయి లిఖితపూర్వక నివేదిక అందిన తర్వాత, ఈ కమిటీ తన తుది నివేదికను జాతీయ మహిళా కమిషన్‌కు సమర్పించనుంది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర జనవరి 28 నుంచి 31 వరకు జరిగింది. ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరయ్యారు.

# యూట్యూబ్ లో కొత్త ఫీచర్ గమనించారా

## - 27 భాషల్లోకి వీడియోలు!




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గూగుల్ యాజమాన్యంలోని ప్రముఖ వీడియో ప్లాట్‌ఫామ్ యూట్యూబ్, తన ఏఐ ఆధారిత ఆటో-డబ్బింగ్ ఫీచర్‌ను యూజర్లందరికీ అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటివరకు పరిమితంగా ఉన్న ఈ సౌకర్యం, ఇప్పుడు అన్ని ఛానెళ్లకు విస్తరించింది. దీని ద్వారా వీడియోలను 27 భాషల్లోకి ఆటోమేటిక్‌గా డబ్ చేసి చూడవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంటెంట్‌ను భాషా అడ్డంకులు లేకుండా వీక్షించడానికి ఇది వీలు కల్పిస్తుంది. 2023లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ ఫీచర్‌ను, 2024లో నాలెడ్జ్, ఇన్ఫర్మేషన్ వీడియోలకు విస్తరించారు. ఇప్పుడు మ్యూజిక్ వీడియోలు మినహా దాదాపు అన్ని రకాల వీడియోలకు ఈ ఆటో-డబ్బింగ్ సదుపాయం వర్తిస్తుంది. ఈ ఫీచర్‌కు మంచి ఆదరణ లభిస్తోందని, డిసెంబర్ 2025లో రోజుకు సగటున 60 లక్షల మందికి పైగా వీక్షకులు కనీసం 10 నిమిషాల పాటు ఆటో-డబ్డ్ కంటెంట్‌ను చూశారని యూట్యూబ్ వెల్లడించింది. ఈ అప్‌డేట్‌లో భాగంగా ‘ఎక్స్‌ప్రెసివ్ స్పీచ్’ అనే కీలక ఫీచర్‌ను ప్రవేశపెట్టారు. ఇది డబ్ చేసిన వాయిస్‌ను మరింత సహజంగా, ఒరిజినల్ స్పీకర్ హావభావాలకు, టోన్‌కు దగ్గరగా ఉండేలా చేస్తుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ హిందీ, ఇంగ్లీష్, స్పానిష్‌తో సహా ఎనిమిది భాషల్లో అందుబాటులో ఉంది. దీనితో పాటు, డబ్బింగ్‌కు అనుగుణంగా స్పీకర్ పెదవుల కదలికలను సరిపోల్చే ‘లిప్ సింక్’ ఫీచర్‌పై కూడా యూట్యూబ్ ప్రయోగాలు చేస్తోంది. వీక్షకులు తమకు నచ్చిన భాషను ఎంచుకోవడానికి ‘ప్రిఫర్డ్ లాంగ్వేజ్’ సెట్టింగ్‌ను కూడా యూట్యూబ్ జోడించింది. క్రియేటర్లు తమకు ఇష్టం లేకపోతే ఈ ఆటో-డబ్బింగ్ ఫీచర్‌ను ఆఫ్ చేసుకునే వెసులుబాటు కూడా కల్పించారు. ఈ ఫీచర్ వల్ల క్రియేటర్లు తమ కంటెంట్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు సులభంగా చేరువ చేయడానికి గొప్ప అవకాశం లభించినట్లయింది.

# మహేశ్వరం మండలంలో అక్రమ మట్టి మాఫియా

- కేబీ తండాలో జోరుగా మట్టి తవ్వకాలు
- లంచాలకు లొంగిన అధికారులు
- మూగబోయిన పోలీస్ యంత్రాంగం
- విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టిన మట్టి లారీ
- విద్యుత్ స్తంభాలు ఇండ్లపై పడడంతో పరుగులు తీసిన ప్రజలు



మహేశ్వరం (ప్రశ్న న్యూస్) తెలంగాణలో అవినీతి, అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మహేశ్వరం మండల పరిధిలోని కేబీ తండాలో అక్రమ మట్టి తవ్వకాలు రోజురోజుకూ మరింత జోరందుకుంటున్నాయి. ప్రభుత్వ భూములే లక్ష్యంగా పగలు--రాత్రి తేడా లేకుండా భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు సాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరించడంపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి మాఫియాతో చేతులు కలిపి లంచాలు తీసుకొని మౌనం పాటిస్తున్నారన్న స్థానికుల నుండి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మట్టి మాఫియా కనుసైగల్లో ఇంతటి అక్రమ కార్యకలాపాలు సాగుతున్నా పోలీసుల నిఘా పూర్తిగా కరువైనట్టే కనిపిస్తోందని రాత్రి వేళల్లో మట్టి తరలిస్తున్న లారీలు ఇష్టానుసారంగా తిరుగుతుండటమే దీనికి నిదర్శనం అంటున్నారు. ఇటీవల రాత్రి సమయంలో ఒక అక్రమ మట్టి లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో నాలుగు స్తంభాలు ఇండ్లపై కూలిపడ్డాయి. ఈ ఘటనలో ప్రాణ భయంతో ఇండ్ల నుండి ప్రజలు పరుగులు తీశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో తండావాసులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ కొద్ది సేపు ఆలస్యం జరిగి ఉంటే పరిస్థితి మరింత విషమంగా మారేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





### ప్రజల ప్రాణాలతో చెలగాటం ఎవరి బాధ్యత.?

మట్టి మాఫియా తో పగలు, రాత్రి తేడా లేకుండా ఇష్టారాజ్యంగా తిరుగుతున్న లారీలతో పెను ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవర్లు సరిగ్గా లారీలు నడపకపోవడంతో విద్యుత్ స్తంభాలకు ఢీకొని ఇండ్లపై స్తంభాలు కూలినా అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు లేవని, లారీలు సీజ్ చేయలేదని, మట్టి మాఫియా నిర్వాహకులపై కేసులు నమోదు కాలేదని ఇవన్నీ చూస్తుంటే ఇది కేవలం అధికారుల వైఫల్యమా.? లేదా అధికారుల కనుసైగల్లోనే అక్రమ మట్టి దందా కొనసాగుతోందా.? అనే అనుమానాలు స్థానిక ప్రజల్లో మరింత బలపడుతున్నాయి.

### ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం..

అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడడంతో పాటు పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతుందని తండావాసుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఇవన్నీ తెలిసినా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల నుండి ఉత్పన్నమవుతున్నాయి.

### తండావాసుల డిమాండ్..

కేబీ తండాలో అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని,లంచాలు తీసుకున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు ఉన్నత అధికారులు స్పందించిరాత్రివేళల్లో గట్టి పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలనిస్థానికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఇంకా చర్యలు తీసుకోకపోతే పెద్ద ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది.?అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని తండావాసులు హెచ్చరిస్తున్నారు.

# సీపీఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం** (ప్రశ్న న్యూస్) రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మరింత భూస్థాపితం కావడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గతంలో ఉన్న దొరల పాలనను, గడీలను బద్దలు కొట్టి కాంగ్రెస్ ప్రజాపాలన తీసుకువచ్చాం. వరి వేస్తే ఉరే అన్న గత పాలకులకు బుద్ధి చెప్పేలా వరి పండించిన వారికి కూడా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ది అని అన్నారు. రైతుల పంటలకే కాదు ఇంటి అవసరాలకు కూడా ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ది. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి. సొల్లు కబుర్లు చెప్పే వారిని నమ్మొద్దు. అధికారం ఉన్న వారికి పట్టం కడితే మరింత అభివృద్ధి చేసి చూపుతాం. నియోజకవర్గ పరిధిలో, కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క అర్హులైన వారికి అన్ని సంక్షేమ పథకాలను అందిస్తాం. అన్ని రోడ్లను, మౌలిక వసతులను తీర్చేది శ్రీనన్న మాత్రమే. ఇళ్ల స్థలాలు ఇచ్చేది నేనే, ఇల్లు ఇచ్చేది నేనే. ఇండిపెండెట్ లు లేరు, మరొక పార్టీ లేదు కేవలం హస్తం గుర్తు, సుత్తి కొడవలి నక్షత్రం మాత్రమే. కొత్తగూడెం కార్పొరేషన్ లో సీపీఎం సహకారంతో 60 డివిజన్ల కు గాను 57 డివిజన్ల కు పైగా గెలిచి తీరుతామని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588